మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 14.07.2026 | సంపుటి : 01 | సంచిక : 191 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 14.07.2026 | Volume : 01 | Issue : 191 | Pages : 12 | Cost : 2/- |


## బనకచర్లపై నోటీసులు ఇవ్వడం
# కుదరదు

- తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం స్పష్టీకరణ

- పిటిషన్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడి



**న్యూఢిల్లీ,జూలై 13 :** పోలవరం, గోదావరి నీటి వినియోగం, బనకచర్ల అనుసంధానం అంశాలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ వేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఏపీ ప్రభుత్వానికి నోటీసులు ఇవ్వాలని, ఇంజక్షన్ ఉత్తర్వులు మిగతా2లో...

## పవన్ కళ్యాణ్‌కు సిఎం ఫడ్నవీస్ పరామర్శ



**ముంబై,జూలై 13 :** తన భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆస్పత్రికి వెల్లి పరామర్శించారు. సందర్భంగా పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని ఫడణవీస్ అడిగి తెలుసుకున్నారు. ఆయన మిగతా2లో...



## ఎల్-నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు
# ప్రభుత్వం సన్నద్ధం

- మూడు దశల ముందస్తు కార్యాచరణ
- ఇక్రిశాట్‌లో శాస్త్రవేత్తలతో మంత్రి తుమ్మల ఉన్నతస్థాయి సమీక్ష
- కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండాలి
- వాతావరణ, భూగర్భజలాలు, నీటిలభ్యత పరిస్థితులపై బులెటిన్ విడుదల
- 'రైతు నేస్తం' కార్యక్రమంలో ఎల్-నినోపై రైతులకు ప్రత్యేక అవగాహన
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్,జూలై 13 :** ఎల్-నినో ప్రభావాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేలా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ లో భారత వాతావరణ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, మిగతా2లో...

## కేంద్ర సహకారంతోనే
# అభివృద్ధి సాధ్యం

- పార్లమెంటులో వివిధ సమస్యలపై ప్రస్తావించాలి
- మెట్రో, ట్రిపుల్ ఆర్ తదితర అంశాలపై అనుమతులు రాబట్టాలి
- ఎంపీలతో ప్రజాభవన్‌లో సిఎం రేవంత్ భేటీ
- ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరు
- సమావేశంలో సలహాదారు జితేందర్ రెడ్డి, ఎంపీలు హాజరు



**హైదరాబాద్,జూలై 13 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారం ఉంటేనే తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించగలం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సి ఉందన్నారు. హైదరాబాద్ కు ఎఐఓ ను తీసుకురావాలి. ఇందుకు బీజేపీ ఎంపీలు చొరవ చూపాలన్నారు. మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. మెట్రో విస్తరణకు సంబంధించి రుణాల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. మిగతా2లో...

## షాబాద్ నరహంతకుడు
# మృతి

- పురుగుల మందు తాగి ఆత్మహత్య
- సూసైడ్‌కు ముందు సెల్ఫీ వీడియో
- కొత్తూరు మండలంలో ఘటన
- వివరాలు వెల్లడించిన ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి



2లో

## సాధ్యమైనంత మేర గోదావరి
# జలాల వినియోగం

- మేడిగడ్డ వద్ద గేట్లు మూసివేస్తే బ్యారేజీకు ప్రమాదం
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక మేరకు నడుచుకుంటున్నాం
- సమ్మక్క ప్రాజెక్టును సందర్శించిన మంత్రులు



2లో

## జాడలేని వర్షాలు...
## ముఖం చాటేసిన మబ్బులు

- మళ్లీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



2లో



## సుప్రీం సాక్షిగా బయటపడ్డ
# రేవంత్ వైఫల్యం

- బనకచర్లపై పిటిషన్ అంతా తప్పలదడక
- గురువు చంద్రబాబు కోసమే డ్రామాలు
- మరోమారు మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు

**సంగారెడ్డి,జూలై 13 :** రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు సుప్రీంకోర్టు సాక్షిగా బయటపడ్డాయని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మొదటి నుంచి రాజకీయ కాంక్ష తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని ధ్వజమెత్తారు. తన రాజకీయ గురువు చంద్రబాబుకి మిగతా2లో...

## సింగరేణిని భ్రష్టు పట్టించిన
# బిఆర్ఎస్, కాంగ్రెస్

- గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారు
- అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది
- సింగరేణి భరోసా యాత్రలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం,జూలై 13 :** సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అక్రమంగా కేటాయించిన మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని.. బొగ్గు గనులను పారదర్శకంగా కేటాయించాలని మిగతా2లో...

## సిఎం రేవంత్
# దిగజారుడు భాష

- బూతుపురాణాలు సరికాదు
- ఎంపి ఈటెల రాజేందర్ హితవు



**హైదరాబాద్,జూలై 13 :** రాష్ట్ర చరిత్రలో అత్యంత దిగజారుడు భాష మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి ఒక్కడేనని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. గత కొద్ది రోజులుగా ప్రతిపక్షాలను అందునా బీఆర్ఎస్ లక్ష్యంగా బూతు పురాణం అందుకుంటున్న మిగతా2లో...

# సాధ్యమైనంత మేర గోదావరి జలాల వినియోగం

**ములుగు,జూలై 13 :** రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జలాలను సాధ్యమైనంత మేర వినియోగించు కోవాలని నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సమక్క బ్యారేజ్‌లో గేట్లు మూసివేయడం వల్ల 71 మిాటర్ల ఎత్తులో నీటి నిల్వలు ఉన్నాయని, అందువల్ల దేవాదుల ప్రాజెక్టు ద్వారా 7 మోటార్లతో నీటిని ఎత్తిపోస్తున్నామని చెప్పారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమక్క సాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ లెనిన్ వస్తల్ టోప్పో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సమక్క బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రులు గోదావరి జలాల వినియోగం, కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కన్నెపల్లి పంప్‌హౌస్ ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించే వారికి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. మేడిగడ్డ వద్ద గేట్లు మూసివేస్తే బ్యారేజ్‌కు ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారని, వారి సూచనలను పాటిస్తున్నామని తెలిపారు. పారే నీటినే ఎత్తుకునే అవకాశం ఉంటే మూడు బ్యారేజీలు ఎందుకు నిర్మించారో మాజీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ఆధారంగానే ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 22 రిజర్వాయర్ల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని వెల్లడించారు.
సమక్క బ్యారేజ్‌లో నీటిని నిల్వ చేస్తే పంపింగ్ సులభమవుతుందని చెప్పారు.

మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నుంచి ప్రవహించే నీటిని పంపింగ్ చేసే అవకాశం ఉన్నప్పుడు భారీ బ్యారేజీల నిర్మాణం ఎందుకు చేపట్టారో మాజీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, ఇంజినీర్ల సూచనల మేరకే ప్రభుత్వం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. గతంలో నిర్మించిన అనేక డ్యామ్‌లు సురక్షితంగా ఉండగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన బ్యారేజీలు మాత్రం నాణ్యత సమస్యలతో నిలిచిపోయాయని ఆరోపించారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా సాగు, తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కాళేశ్వరం నీటిని ఉపయోగించకుండానే గత ఏడాది 84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని చెప్పారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో నాణ్యత లోపాలు ఉన్నాయని నిపుణుల కమిటీ ఇప్పటికే నివేదించిందని తెలిపారు. మేడిగడ్డ వద్ద నీటిని నిల్వ చేయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ గత ప్రభుత్వ హయాంలోనే సూచించిందని గుర్తుచేశారు. డిజైన్ మార్పులు, నాణ్యతా లోపాల కారణంగానే ప్రస్తుతం ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. మేడిగడ్డపై ఐఐటీ బాంబే నిపుణులతో పాటు సైన్యం సహకారంతో సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తున్నామని.. మరమ్మతులకు అవసరమైన నివేదికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చి పనులు పూర్తి చేస్తున్నామని, ప్రస్తుతం 7 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నామని చెప్పారు.

# ఎల్-నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మి÷-లలెట్స్ రీసెర్చ్, సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధరంగ ఉన్నతాధికారులతో మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మూడు దశల కంటింజెన్సీ ప్రణాళికలను సమగ్రంగా పరిశీలించి, శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచనలకు అనుగుణంగా తుది కార్యాచరణపై మంత్రి చర్చించారు. ముందుగా వివిధ ఇన్స్టిట్యూషన్స్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు ఎల్-నినో పరిస్థితులను తట్టుకునే విధంగా వారు వారు సిద్ధం చేసిన కార్యచరణను మంత్రికి తెలియచేశారు. ముఖ్యంగా కరువు పరిస్థితు లను ఎదుర్కొనేందుకు వీలుగా తట్టుకొనే పంటలు మరియు రకాలు, ఇప్పటికే సాగు చేసిన పంటలలో తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక సమర్పించారు. మంత్రి మాట్లాడుతూ, శాస్త్రవేత్తలు సూచించిన ప్రతి యాజమాన్య చర్యను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసి, జిల్లాల్లో అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అనుబంధ రంగ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. తరువాత మాట్లాడిన వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎల్-నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యమవడం వంటి అవకాశాల ను దృష్టిలో పెట్టుకుని జూలై 15, జూలై 30, ఆగస్టు 15 తేదీలను ప్రాతిపది కగా తీసుకుని మూడు దశల్లో రాష్ట్రవ్యాప్త కంటింజెన్సీ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా జిల్లా వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసినట్లు చెప్పారు. జూలై 15 వరకు వర్షాలు ఆలస్యమైతే 16.30 లక్షల క్వింటాళ్ల విత్తనాలు, జూలై 30 వరకు ఆలస్యమైతే 13.82 లక్షల క్వింటాళ్లు, ఆగ స్టు 15 వరకు వర్షాభావ పరిస్థితులు కొనసాగితే 12.70 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరమవు తాయని అంచనా వేసి ముందుగానే అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# షాబాద్ నరహంతకుడు మృతి

**కొత్తూరు,జూలై 13 :**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో అతి కిరాతకంగా ఆరుగురిని హత్య చేసిన హంతక ఉన్మాది రాజ్ కుమార్ కథ విషాదంగా ముగిసింది. కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ పరిధిలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియో సైతం తీసుకున్నాడు. కొత్తూరు మండలంలోని పెన్జర్ల రెవెన్యూ పరిధిలోని ఓ వెంచర్ సమీపంలోని వ్యవసాయ పొలంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు సిబ్బంది రాజ్‌కుమార్ మృతదేహాన్ని గుర్తించేందుకు మృతిని సోదరుడు, పెంజర్ల గ్రామంలో నివాసముండే మేనమామలను పిలిపించారు. వారు రాజ్ కుమార్ (29) మృతదేహాన్ని గుర్తించారు. మృతుని పక్కన పురుగుల మందు డబ్బా పడి ఉంది. ఘటనా స్థలాన్ని ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నిందితుడు రాజ్‌కుమార్.. షాబాద్‌లో ఓ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తూ ఉండేవాడు. దాంతో మే నెలలో ఇతనిపై బాలిక బంధువులు ఫిర్యాదు చేయడంతో షాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కింద కేసు నమోదు చేశారు. పోక్సో కేసు పెట్టారన్న కోపం పెంచుకున్న నిందితుడు.. శుక్రవారంఅర్ధరాత్రి బాలిక ఇంటికి వెళ్లి.. ఆమె తల్లి, అమ్మమ్మను కత్తితో పొడిచి హత్య చేశాడు. అనంతరం బాలికను తీసుకొని దైవాలగూడానికి చేరుకొని, అతని సొంత ఇంట్లో భార్య, ఇద్దరు కుమారులను కుడా కత్తితో పొడిచి చంపాడు. తిరిగి అక్కడ నుండి బాలికను తీసుకొని సుమారు 200 మీటర్ల దూరంలో బాలికను కూడా హత్య చేసి పరారయ్యాడు. అనంతరం అతని తండ్రికి ఫోన్ చేసి.. 'నేను ఆరుగురిని హత్య చేశాను.. నేను కూడా ఆత్మహత్య చేసుకుంటున్న' అని చెప్పాడు. అయితే ఆరుగురి హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పోలీసులు 12 బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం కొత్తూరు మండలం పెంచర్ల రెవెన్యూ పరిధిలోని ఓ వెంచర్‌లో మృతదేహం కనిపించింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి చూడగా.. ఆ మృతదేహం రాజ్ కుమార్‌దిగా గుర్తించారు. మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిందితునికి ఆన్‌లైన్ బెట్టింగ్ కూడా అలవాటు ఉంది. ఆన్‌లైన్ బెట్టింగ్ పెట్టి సుమారు రూ.2కోట్లు అప్పు చేశాడు. దాంతోపాటు అతడు 16 సిమ్ కార్డులను తీసుకొని నెంబర్లు మారుస్తూ వాడుతున్నాడు. **వాడిని అంత ప్రశాంతంగా చనిపోనియాల్సింది కాదు..: మృతుని సోదరుడు భాస్కర్** అభం శుభం తెలియని పసిపిల్లలతోపాటు మరో ముగ్గురి ప్రాణాలు తీసిన రాజ్‌కుమార్ అంత ప్రశాంతంగా చనిపోవాల్సింది కాదని, వాడిని ఎన్‌కౌంటర్ చేసి చంపాల్సిందని మృతుని సోదరుడు భాస్కర్ అన్నారు. వాడి వల్ల ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యాయని ఏడుస్తూ పోలీసుల ముందు మొరపెట్టుకున్నాడు.

# సుప్రీం సాక్షిగా బయటపడ్డ రేవంత్ వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి)

గురుప్రదక్షిణ చెల్లించుకునేందుకే సీఎం రేవంత్ ఆరాటపడుతున్నారని విమర్శించారు. గోదావరి, నల్లమల కేసులో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి మొట్టికాయలు వేసిందని, కావాలనే లోపాలతో కూడిన కేసును వేయడం వల్లే ఈ కేసు నిలువదని ఉన్నత న్యాయమూర్తులు చెప్పారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో చేస్తున్నట్లు చూపించుకోవడానికి కేవలం బ్యాక్ డేట్ ఉత్తరాలు రాసిందని ఎద్దేవా చేశారు.గోదావరి బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని మొదటి నుంచి బీఆర్ఎస్ మొత్తుకుంటూనే ఉందని హరీష్ రావు తెలిపారు. చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కు అయ్యారని చెప్పడానికి ఇంకేం ఆధారాలు కావాలి? 'నువ్వు కొట్టినట్టు చెయ్.. నేను తిట్టినట్టు చేస్తా' అన్నట్లుగా రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు. రేవంత్ కేవలం ఉద్యమ ద్రోహినే కాదు, తెలంగాణకు జలద్రోహిగా కూడా మారిపోయారు' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బనకచర్లపై సమావేశానికి వెళ్లనని చెప్పిన రేవంత్, ఆ తర్వాత దొంగచాటుగా వెళ్లారని ఆరోపించారు. పైగా చంద్రబాబుకు అత్యంత నమ్మకస్తుడైన, తెలంగాణ ద్రోహి అయిన ఆదిత్యనాథ్ దాస్‌ను కమిటీలో ఎలా నియమిస్తారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి జల వనరులపై అవగాహన తక్కువ, ఆవేశం ఎక్కువ అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. గోదావరి నల్లమల సాగర్‌పై ఆంధ్రప్రదేశ్ టెండర్లను 11 డిసెంబర్ 2025 నాడే పూర్తి చేసిందని, దానిపై కాంగ్రెస్ ప్రభుత్వం 16 డిసెంబర్ 2025న రిట్ పిటిషన్ వేసిందని హరీష్ రావు గుర్తుచేశారు. అది డిస్మిస్ అయిన తర్వాత గత 7 నెలలుగా ఈ ప్రభుత్వం ఏం చేస్తూ తమాషాలు చేస్తోందని ప్రశ్నించారు. నిన్న మొన్నటి వరకు రివ్యూలు చేయాల్సిన పాలకులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకో వడానికి బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలో ముగ్గురు సీఎంల అజెండా ఏంటో రేవంత్ రెడ్డి బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 'ఎన్ఓసీ' పేరిట తెలంగాణ ప్రయోజనాలను రేవంత్ ఏపీకి అమ్ము కుంటున్నారని, దీనిపై అసెంబ్లీని సమావేశపరిచి చర్చ జరపాలని, దొంగచా టుగా వ్యవహారాలు నడిపితే తాము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బనకచర్ల విషయంలో రేవంత్ తీరు అనుమానాస్పదంగా ఉందని, అందుకే ఇవాళ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ సమావేశానికి వెళ్లలేదని పేర్కొన్నారు.

# జాడలేని వర్షాలు... ముఖం చాటేసిన మబ్బులు

## - మళ్లీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు




**హైదరాబాద్,జూలై 13 :** తెలంగాణలో జులై నెలలోనూ ఎండలు తీవ్రత మళ్లీ మెల్లగా పెరుగుతోంది. వర్షాలు ముఖం చాటేయంతో ఎండలు కొనసాగుతున్నాయి. సాధారణంగా ఈ కాలంలో వర్షాలు కురవాల్సి ఉండగా, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగాయి. జులై రెండో వారంలోనూ సాధారణం కంటే సుమారు 3.5 డిగ్రీల సెల్సియస్ అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణ పరిస్థితుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పగటి వేళల్లో ఎండ తీవ్రత పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, వచ్చే రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు, అనారోగ్య సమస్యలున్న వారు అవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లకుండా ఉండటం మంచిదని సూచిస్తున్నారు. అలాగే తగినంత నీరు తాగడం, తేలికపాటి దుస్తులు ధరించడం, ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# బనకచర్లపై నోటీసులు ఇవ్వడం కుదరదు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని పిటిషన్‌లో కోరింది. తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రధాన పిటిషన్‌లో లోపాలు ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది. లోపాలు సరిదిద్దే వరకు విచారణ చేపట్టడం కుదరదని స్పష్టం చేసింది. 15 మంది ప్రతివాదులు ఉన్నారని తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. లోపాలు సరిదిద్దాక విచారణలో మిగతా అంశాలు పరిశీలిస్తామని కోర్టు పేర్కొంది. పిటిషన్‌పై విచారణ జరపకుండా నోటీసులివ్వలేమని తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు నిరాకరించింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ సందర్భంగా, ఈ పిటిషన్ నిబంధనలకు విరుద్ధంగా లిస్ట్ అయ్యిందంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒరిజినల్ సూట్ విషయంలో నిబంధనల ప్రకారమే విచారణకు రావాలని స్పష్టం చేసింది.రిజిస్ట్రీ రూల్స్ ప్రకారం ఇటువంటి ఒరిజినల్ సూట్ పిటిషన్‌ను ముందుగా చాంబర్ జడ్జి ముందు దాఖలు చేయాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆ ప్రక్రియ పూర్తికాకముందే ప్రతివాదులకు నోటీసులు ఇవ్వకుండా నేరుగా బెంచ్ ముందుకు విచారణకు రావడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. అయితే, అప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన వాదననూ సుప్రీంకోర్టు పట్టించుకోలేదు.

# సింగరేణిని భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్, కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేసిందని తెలిపారు. సింగరేణిలో కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల-2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిలో బొగ్గు మాయమైందని కేటీఆర్, హరీశ్ లేఖలు రాసినట్లు చెప్పారు. 'సింగరేణి అంశంలో కేంద్రం తలదూర్చదని మీకు తెలియదా? మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు సింగరేణి డబ్బు ఖర్చు చేస్తారా? సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారని వ్యాఖ్యానించారు. సింగరేణికి చేసిన మేలు ఏమిటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌పై మాత్రం కేసీఆర్ మాట్లాడలేదన్నారు. సింగరేణిలో ఏం జరిగినా కేంద్రాన్ని సంప్రదించడం లేదన్నారు. సింగరేణిపై కేంద్రం పెత్తనం ఉండదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వాల విధానాలపై మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వ కాలంలో దేశంలో అతిపెద్ద బొగ్గు కుంభకోణం జరిగిందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆ సమయంలో జరిగిన బొగ్గు గనుల కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని, అనంతరం బొగ్గు బ్లాకుల కేటాయింపులు పారదర్శకంగా జరగాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వేలం ప్రక్రియ లేకుండానే సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ను కేటాయించిందని తెలిపారు. ఈ బ్లాక్‌లో గ్రేడ్-8 నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, మరో 40 నుంచి 50 సంవత్సరాల వరకు సింగరేణి అవసరాలను తీర్చగల సామర్థ్యం ఉందని చెప్పారు. సింగరేణి సమస్యలను తాను పలుమార్లు ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని, సంస్థకు మరిన్ని బొగ్గు బ్లాకులు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి వివరించానని కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రస్తుతం సింగరేణి ఎదుర్కొంటున్న పరిస్థితులకు బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు.

# కేంద్ర సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్ఆర్ఆర్ భూసేకరణ ఒక కొలిక్కి వచ్చింది.. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని దాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉందన్నారు. మూసీ పునరుజ్జీవానికి సంబంధి ంచి కేంద్రం నుంచి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కోసం అనుమతులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. సాగునీటికి సంబంధించి తుంగభద్ర గేట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఆర్ పాటిల్ తో చర్చించాం. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఇవ్వాల్సి ఉంది. డిండి-30 టీఎంసీలకు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు-90 టీఎంసీలకు ఔక్షఅ ఇవ్వాల్సి ఉంది.

120 టీఎంసీలకు కేంద్రం అనుమతులు వస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవచ్చు. గోదావరి, కావేరి నదుల అనుసం ధానంతో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుంది. కేంద్రం సహకరిస్తే కేంద్రం సహకరించిందని మేం నిరభ్యంతరంగా చెబుతాం. కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ఒప్పుకునేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవని అన్నారు. తుమ్మిడిహట్టి, పోర్ట్ కనెక్టివిటీ, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్ పోర్ట్స్ కు సంబంధించిన అనుమతులు వీలైనంత త్వరగా పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. ఎంపిలతో భేటీలో రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. సమావేశంలో కాంగ్రెస్ ఎంపిలతో పాటు బిజెపి ఎంపిలు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ దిగజారుడు భాష

(మొదటి పేజీ తరువాయి)

సీఎం తీరుపై ఆయన స్పందించారు. కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద నీళ్లు 94 మిాటర్లు లేకున్నా కేవలం రూ.2 కోట్లతో కాఫర్ డ్యామ్ నిర్మించి నీళ్లు లిఫ్ట్ చేయొచ్చు. అది వదిలేసి సలహాలు ఇస్తున్న ఇంజినీర్లను తిట్టడం, బీఆర్ఎస్ నాయకుల రక్తం చిందిస్తా అనడం మూర్ఖత్వమన్నారు. రేవంత్ రెడ్డి నాకు ఎన్‌డీఎస్ఏ చెప్తేనే ప్రాజెక్టుల్లో నీళ్లు నింపుతా అని అజ్ఞానంతో మాట్లాడుతున్నాడు.

అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పిల్లర్లు ఎక్కడా కుంగిపోలేదని, ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ ప్రకారం అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు గ్రౌటింగ్ కూడా చేశారన్నారు. ఎల్ నినో ప్రభావం ఉన్నందున అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నీళ్ళు నింపుతామని రేవంత్ రెడ్డి ఎన్‌డీఎస్ఏ దగ్గరికి వెళ్ళి అడిగాడా? అని నిలదీశారు. ఇప్పటికైనా భేషజాలకు పోకుండా కాళేశ్వరం జలాలతో ప్రాజెక్టులను నింపి రైతులను ఆదుకోవాలని హితవు పలికారు.

# పవన్ కళ్యాణ్‌కు సిఎం ఫడ్నవీస్ పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యులు అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై కూడా వివరాలు ఆరా తీశారు. తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆస్పత్రికి వచ్చి పరామర్శించినందుకు దేవేంద్ర ఫడణవీస్‌కు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా ఇద్దరు నాయకులు కాసేపు ఆత్మీయంగా పలుకరించుకున్నట్లు తెలుస్తోంది. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారని ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తవడంతో అభిమానులు, జనసేన కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

● చిన్నారులకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ.



**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి జూలై 13**జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం సుందిల్ల గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు ఆల్బెండజోల్ 400 ఎమ్జి మాత్రలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు స్వయంగా మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడి,శారీరక మరియు మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం వైద్య సిబ్బంది నులిపురుగుల నివారణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి,పిల్లల ఆరోగ్య పరిరక్షణలో పరిశుభ్రతతో పాటు సమయానికి మందులు తీసుకోవడం ఎంతో అవసరమని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.ఆరోగ్యవంతమైన బాలలే మన సమాజానికి బంగారు భవిష్యత్తు అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# 1 కోటి 80 లక్షల తో గౌడ్స్ ,ముదిరాజ్ కుమ్మరి గ్రేవి యార్డ్ కు నిధులు మంజూరు

● ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి కి ఘనంగా సన్మానం





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 13 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** గౌడ్స్ ముదిరాజ్ కుమ్మరి సంఘం గ్రేవ్ యార్డ్ కు నిధులు సాంక్షన్ చేయించిన ఎమ్మెల్యేకి సన్మానం ఉమ్మడి చిలుక నగర్ ప్రస్తుత బీరప్ప గడ్డ డివిజన్ లోని శ్రీనగర్ కాలనీలో గౌడ్స్ ,ముదిరాజ్ మరియు కుమ్మరి సంఘాలకు సంబంధించిన గ్రేవ్ యార్డ్ కి నిధులు సాంక్షన్ చేయించిన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కి గౌడ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపి వారికి శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి గ్రేవీ యాడికి 1 కోటి 80 లక్షల రూపాయలు శాంక్షన్ చేయించినందుకు మొదటి విడతగా 45 లక్షల రూపాయలు రావడం ఎంతో సంతోషంగా ఉందని వారికి శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు

# నేరేడుచర్ల పీహెచ్‌సీలో ప్రసవించిన ఇద్దరు బాలింతలను సురక్షితంగా ఇంటికి తరలింపు




**నేరేడుచర్ల, జూలై 14 (ప్రజావాణి):** నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సాధారణ ప్రసవం ద్వారా పండంటి మగ శిశువులకు జన్మనిచ్చిన ఇద్దరు బాలింతలను ప్రభుత్వ 102 అంబులెన్స్ సేవల ద్వారా వారి స్వగ్రామాలైన దీర్ఘణచర్ల, మట్టంపల్లి గ్రామాలకు సురక్షితంగా తరలించారు.ప్రసవానంతరం తల్లులు, నవజాత శిశువులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటికి పంపించినట్లు వైద్యాధికారి డా. పున్న నాగిని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న ఉచిత, నాణ్యమైన ప్రసూతి సేవలను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని, సురక్షిత ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రులనే ఆశ్రయించాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా బాలింతలకు వైద్యులు, నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, 102 అంబులెన్స్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనూ సల్వాది శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్ విజయ, సూపర్‌వైజర్లు ధనమ్మ, వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ ఉపేందర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు."సురక్షిత ప్రసవం -- తల్లి, బిడ్డల ఆరోగ్యానికి ప్రభుత్వ ఆసుపత్రే భరోసా" అని వైద్య బృందం పేర్కొంది.

# SIR కార్యక్రమం పై అధికారులతో కలిసి పరిశీలించిన బొబ్బ నవతారెడ్డి



**శేరిలింగంపల్లి, చందానగర్ : (ప్రజావాణి) జూలై 13** దీప్తి శ్రీ నగర్ కాలనీ లో జరుగుతున్న SIR కార్యక్రమాన్ని మియపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ గారితో కలిసి పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి. అర్హులు అందరూ తమ ఓటు హక్కు ను కాపాడుకోవాలని పిలుపు ఇచ్చారూ.ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు కావాలి. ఖచ్చితమైన ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. SIR కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలి అని చందానగర్ పలు కాలనీలో తిరిగి ప్రజలకు SIR గురించి చైతన్యం చేస్తున్నామని తెలిపారు బీ ఎల్ ఓ లు , బి ఎల్ ఎ లతో కలిసి పలు కాలనీలో పర్యటించారు

# సుల్తాన్‌బాద్ గురుకుల పేరెంట్స్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ నాయకుడు పెర్క శ్యామ్



**మంథని నియోజక వర్గం, జూలై 13, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌బాద్‌లోని తెలంగాణ సాంఘి క సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల పేరెంట్స్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బండెల రాజశేఖర్‌ను టిపిసిసి నాయకుడు పెర్క శ్యామ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 640 మంది విద్యార్థులు చదువుతున్న ఈ విద్యాసంస్థ అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతి, సంక్షేమం కోసం కమిటీ సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టి ఈ పి ఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు ధార మధు, కాంగ్రెస్ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొల్లి స్వామి, పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షుడు లంకదాసరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి గుండేటి శ్రీనివాస్, కార్యదర్శి పానుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో శివుని జన్మ ఆరుద్ర నక్షత్ర వైభవంగా ప్రత్యేక పూజలు

● ఓం నమః శివాయ నినాదాలతో మార్మోగిన దేవస్థానం.
● ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో.





**ఎల్కతుర్తి, ప్రజావాణి న్యూస్:-**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శివాలయంలో సోమవారం శివుని జన్మ ఆరుద్ర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి పంచామృత సహిత మహా రుద్రాభిషేకం,సహస్ర బిల్వార్చన,విశేష అర్చనలు, మహామంగళహారతి నిర్వహించారు.అనంతరం స్వామివారికి నైవేద్య సమర్పణ చేసి, ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు, ప్రసాదాల పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం అంతా శివనామస్మరణతో మారుమోగగా,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, శివుని జన్మ ఆరుద్ర నక్షత్ర పర్వదినాన భక్తితో రుద్రాభిషేకం,బిల్వార్చన చేయడం వల్ల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం,సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు,పరిసర ప్రాంతాల భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు,మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షునిగా రామని అశోక్



**మన సమగ్ర ప్రజావాణి జులై 13 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**దళిత జర్నలిస్టు ఫోరం (డీజేఎఫ్) సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్టు రామని అశోక్ నియమితులయ్యారు. ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపాగు జాన్ ఆదేశాల మేరకు ఈ నియామకాన్ని చేపట్టినట్లు రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయ్ రాజు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామని అశోక్‌పై ఉన్న విశ్వాసంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. జిల్లాలో మండల, పట్టణ, నియోజకవర్గ స్థాయి కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి సంస్థను బలోపేతం చేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మహాసభల నిర్వహణకు సహకరించాలని కోరారు.నూతన జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపాగు జాన్, రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయ్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని దళిత జర్నలిస్టులు, ఇతర పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తానని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా సంస్థ తరఫున నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు.ఈ నియామకంపై జిల్లాలోని పలువురు జర్నలిస్టులు, సామాజిక సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ రామని అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మంథని 4వ వార్డులో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహణ

● ఆరోగ్యవంతమైన బాలలే -- అభివృద్ధి చెందిన భారతదేశానికి బంగారు భవిష్యత్తు."





**మంథని నియోజక వర్గం, జూలై 13, ప్రజావాణి:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంథని మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు పాల్గొని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులతో పాటు లైన్ గడ్డ అంగన్‌వాడీ కేంద్రం, గంగాపురి ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు నులిపురుగుల నివారణ ఎంతో అవసరమని తెలిపారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని,అల్బెండజోల్ మాత్రలు వాటి నివారణకు దోహదపడతాయని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థులు, చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలను అందజేసి, వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మంథనిలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రల పంపిణీ

● పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్





**మంథని నియోజక వర్గ ప్రతినిధి, జూలై 13, ప్రజావాణి:**జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంథనిలోని ప్రభుత్వ హైస్కూల్ (కాలేజ్ గ్రౌండ్) మరియు ప్రభుత్వ బాలికల పాఠశాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు మాత్రలు అందజేశారు. అనంతరం పాఠశాలల్లోని సదుపాయాలు, మధ్యాహ్న భోజన నాణ్యతపై ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రమాదకరంగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించే చర్యలు వెంటనే చేపడతామని హామీ ఇచ్చారు.విద్యార్థులు ఆరోగ్యంగా, దృఢంగా ఎదిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించిన చైర్మన్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డపాడులో ఉచిత క్షయ నిర్ధారణ శిబిరం జరిగింది..

**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో క్షయ రహిత భారత్ అభియాన్‌లో భాగంగా ఉచిత టిబి నిర్ధారణ శిబిరం జరిగింది.ప్రతి ఒక్కరి సంక్షేమమే లక్ష్యంగా నిర్వహించిన క్షయ రహిత భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత టిబి నిర్ధారణ వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు టిబి వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన వారికి ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో (కిక్కర ఢిల్లీరావు), బొడ్డు దుష్యంత్, కుత్తుం హేమలయ్య, నెయ్యిల జగబందు, పత్తిరి అప్పలస్వామి, రాజాం అప్పలస్వామి, బొమ్మాళి పద్మ, గేదెల జగ్గమ్మ, వంకల పాపయ్య, కుత్తుశీ కళావతి, బొమ్మాళి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది సేవలందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# జాతీయ నూలు పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ప్రారంభించిన సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**దేవరకొండ ప్రజావాణి జులై 13** ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలి -- వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక గుడిపల్లి,: జాతీయ నూలు పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గుడిపల్లి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారు ప్రారంభించి విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూలు పురుగుల నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఆల్బెండజోల్ మాత్రలను ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన బాల్యం దేశ భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు .గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వహించే జాతీయ నూలు పురుగుల నిర్మూలన కార్యక్రమం ద్వారా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలను నివారించవచ్చున్నారు. నూలు పురుగులు శరీరంలోని పోషకాలను హరించి పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం



చూపుతాయని, అందువల్ల ప్రభుత్వం అందిస్తున్న ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి అర్హత కలిగిన బాలబాలిక తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు కూడా ఆరోగ్య రక్షణకు ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి



మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) సముద్రాల శీనయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్ రెడ్డి, ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ మోపురి ఆంజనేయులు, వడ్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆశా వర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బంది గోవిందు, గ్రామ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి, వాటిని సురక్షితంగా తీసుకునే విధానంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రజల ఫిర్యాదులకు స్పందించిన సింధు ఆదర్శ్ రెడ్డి.. యూజీడీ సమస్యలపై అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన





**రామచంద్రపురం, జూలై 13 (ప్రజావాణి):** భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీ కాలనీలో యూజీడీ (భూగర్భ మురుగునీటి కాలువ) సమస్యలపై స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులకు స్పందించిన మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి సోమవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజర్ ధనుంజయ్‌తో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించిన ఆమె, స్థానికుల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యూజీడీ లైన్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో తక్షణ మరమ్మతులు చేపట్టడంతో పాటు, అవసరమైన చోట్ల కొత్త యూజీడీ లైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి యూజీడీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సింధు ఆదర్శ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాగమణి, బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ ముదిరాజ్, చిన్న, కుమార్, రాకేష్ రెడ్డి, స్వర్ణలతతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గం, కమలానగర్ లో ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించిన

- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 13, గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ నేడు ఉప్పల్ నియోజకవర్గం, కమలానగర్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సిన యువత, వలస వచ్చిన వారు వివరాల్లో మార్పులు చేర్పులు చేసుకోవాల్సిన వారికి ఈ ప్రత్యేక కార్యక్రమం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా, తాడూరి శ్రీనివాస్ స్వయంగా తన ఓటరు ఫారమ్ నింపి, ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూనే, తానే స్వయంగా ముందుండి ఈ బాధ్యతను నిర్వర్తించడం విశేషం. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని, ఏవైనా తప్పులుంటే సకాలంలో సరిదిద్దుకోవాలని ఆయన సూచించారు.

# స్మశాన వాటికలకు రక్షణ కల్పించాలి...

- అక్రమదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 13** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెంలో అన్యాక్రాంతానికి గురవుతున్న దళితుల స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని , అక్రమ దారులపై చర్యలు తీసు కోవాలని కొండమడుగు నర్సింహా రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజు భువనగిరి మండల పరిధి లోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దళితులు (మాదిగ) ఆక్ర మణకు గురవుతున్న దళితుల స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని , సర్వే చేసి చుట్టూ హద్దురాలను పెట్టాలని , ప్రభుత్వం నుండి ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ భువనగిరి మండల తహశీల్దార్ జగన్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దళితులు మాట్లాడుతూ 100 పైగా దళిత కుటుంబాలు గ్రామంలో నివాసం ఉంటున్నామని గత 200 సంవత్సరాలకు పైగా రాయగిరి ప్రాంతానికి చెందిన ఆనాటి దొర భూమి సర్వే నెంబరు 285 లో రెండు ఎకరాలకు పైగా భూమిలో చనిపోయిన పూర్వీకుల నుండి చనిపోయిన వారిని బొంద పెడుతున్నామని తెలిపారు. ఇదే సర్వే నెంబర్లు కౌల్ చేసుకుంటున్న రైతులు ఆ స్మశాన భూమిని ఆక్ర మించుకుంటే 2001 సంవత్సరంలో ఆనాటి భువనగిరి ఎమ్మార్వో ఆస్మశాన



వాటికను సందర్శించి సర్వే చేసి హద్దు రాళ్ళు పెట్టి 20 గుంటల భూమిని కేటాయించగా నేడు ఆ భూమి కొంతమేర ఆక్రమణకు గురైందని తెలిపారు. 20 గుంటల స్మశాన వాటికను కేవలం ఏడు గుంటలు మాత్రమేనని పక్కనున్న రైతులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చిన. ఇప్పుడున్న స్మశాన వాటికలోని గోరీలను ధ్వంసం చేస్తూ , కూలగొడుతున్నారని , ప్రతి పంటకు కొంత భూమిని తోవ్వుతున్నారని దళితుల స్మశాన వాటికను గోరీలను తవ్వడమంటే దళితులను అవమానపరచడమేనని తెలిపారు. మనిషి చనిపోతే బొంద పెట్టడానికి స్మశాన వాటిక అనేది వారి ప్రాథమిక హక్కుని , ఆత్మ గౌరవాన్ని కాపాడటంలో అత్యంత కీలకమైన అంశ మని తెలిపారు. దళితుల స్మశాన వాటిక ఆక్రమించు కొవడం , దారి మూసి వేయడం పరిపాటిగా కొన సాగుతుందని ఆవేదన చెందారు. చట్ట ప్రకారం దళితుల స్మశానాన్ని ఆక్ర మించుకున్న , దారి ఆక్ర మించుకున్న ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ చట్టం కేసు నమోదు చేయాలని ఉన్న ఎందుకు నమోదు చేయడం లేదని అధికారులను , పోలీసులను దళితులు ప్రశ్నించారు. ఇప్పటికైనా దళితుల స్మశాన వాటికకు రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ నిర్మించేలా స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ , కార్యదర్శి బాధ్యత తీసుకొని నిధులు కేటాయించాలన్నారు. తహశీల్దార్ వెంటనే స్పందించి భూమిని సర్వే చేసి , ఆక్రమణలను తొలగించాలి , స్మశాన వాటికకు వెళ్లేందుకు శాశ్వత రహదారి , స్నానాలకు నీటి సౌకర్యము , దింపుడు గల్లము కూడా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కొండమడుగు అశోక్ , గ్రామానికి చెందిన కొండమడుగు చంద్రయ్య , పోశయ్య , రవి , సాయిలు , స్వామి , కుమార్ , ప్రశాంత్ , రామ నరసింహ , కాసారం మల్లయ్య , వంటల స్వామి , పల్లెర్ల మల్లేశం , బూరుగు యాదగిరి , బోనగిరి బాలయ్య , గంధ మల్ల బాలరాజు , పల్లెపాటి పాండు , కర్ణాకర్ , కర్రె మధు , బుద్ధ విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాల పోటీపరీక్షలకు ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభం

**మంథని నియోజక వర్గం, జూలై 13, ప్రజావాణి:** ప్రభుత్వ ఉద్యోగాల పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న పేద, నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్‌ను జూలై 15 నుంచి ప్రారంభిస్తున్నట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా రెండు నెలలపాటు మంథని, కాటారం కేంద్రాల్లో శ్రీ విశ్వ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించనున్నట్లు చెప్పారు. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, పాలకుర్తి, కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మల్హర్‌రావు, పలిమెల తదితర మండలాలతో పాటు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌కు చెందిన అనుభవజ్ఞులైన అధ్యాపకుల సారథ్యంలో ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. కోచింగ్‌లో చేరాలనుకునే అభ్యర్థులు మంథని లేదా కాటారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు ఫారం తీసుకుని, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్, విద్యార్హతల సర్టిఫికెట్ల ప్రతులను జతచేసి సమర్పించాలని కోరారు. ఉచిత కోచింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి కుటుంబానికి, స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆకాంక్షించారు.




# ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణి స్వీకరణ వేగవంతం చేయాలి

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై 13 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి బిఎల్ఓ లకు సూచించారు. సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ వార్డు కార్యాలయంలో జరుగుతున్న సర్ ప్రక్రియను జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ వో లు ఎన్యుమరేషన్ ఫారాలను ఇవ్వడంలోనూ అదే విధంగా పూరించిన ఫారాలను తీసుకోవడంలోనూ పూర్తి బాధ్యతగా వ్యవహరించాలన్నారు ఫారాలు పూరించడంలో ఓటర్ల సందేహాలను నివృత్తి పరుస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. సర్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే తీసుకున్న ఫారాలను వెంటవెంటనే డిజిటలైజ్ చేయించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. అందుబాటులో లేని ఓటర్ల వివరాలను



సూపర్వైజర్లకు అందించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. రోజువారీ టార్గెట్ ను ఏ విధంగా పూర్తి చేయాలో అవసరమైన సలహాలు సూచనలు కలెక్టర్ బిఎల్ఓలకు ఇచ్చారు. అనంతరం కోంపల్లిలో నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ మరియు డిజిటలైజేషన్ ప్రక్రియలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు ఓటర్ల తో నేరుగా మాట్లాడుతూ వారి సందేహాలను నివృత్తి చేస్తూ ఫారాలను ఏ విధంగా పూరించాలనే అంశంపై అవగాహన కల్పించారు.





## ఆర్మూర్ పట్టు చేనేత సహకార సంఘానికి నూతన పాలకవర్గం

- అధ్యక్షులుగా చక్రు, ఉపాధ్యక్షులుగా షికారి శ్రీనివాస్



**ఆర్మూర్ టౌన్ జూలై 13(మన సమగ్ర ప్రజావాణి):-** ఆర్మూర్ పట్టణంలో ఇటీవల గెలుపొందిన పట్టు చేనేత సహకార సంఘం 9 మంది డైరెక్టర్లతో సోమవారం చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శి, సెక్రటరీ పోస్టులకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి సాయికుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా బోచ్ కర్ కోలు గంగ మోహన్, ఉపాధ్యక్షులుగా శికారి శ్రీనివాస్, కార్యదర్శిగా బోచ్ కర్ లక్ష్మీనారాయణ, కోశాధికారిగా బదాం రాజ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి సాయి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బోచ్ కర్ కోలు గంగ మోహన్ చక్రు మాట్లాడుతూ పట్టు చేనేత సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, సంఘం సభ్యులకు ప్రభుత్వ పథకాలు, ఐడి కార్డులు కూడా అందేలా చూస్తానని తెలిపారు. గెలుపొందిన డైరెక్టర్లందరిని పూలమాల శాలువతో క్షత్రియ ఖత్రి సమాజ్ మాజీ కార్యదర్శి బారడ్ గంగా మోహన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పొహార్ శైలేష్, ఖాందేష్ సత్యం, బచ్చేవాళ్ రెడ్డి శ్రీనివాస్, పడాల్ నరేందర్, పడాల్ గణేష్, మాజీ అధ్యక్షులు పోహార్ మోహన్, కర్తన్ గణేష్యామ్, కౌన్సిలర్ పాన్ శ్రీనివాస్, బారడ్ కిషోర్, పొహార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో తెలంగాణ రక్షణ సేన పార్టీ లోకి కాంగ్రెస్, బీజేపీ పార్టీ నేతలు బారీ చేరికలు

**శేరిలింగంపల్లి చందానగర్ (ప్రజావాణి) జూలై 13 ,** తెరాస నేత వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ని శేరిలింగంపల్లి లో వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ తలపెట్టిన పార్టీ బలోపేతం లో భాగంగా ఈ రోజు తెలంగాణ రక్షణ సేన పార్టీ లోకి బంజారా హిల్స్ లోని పార్టీ ఆఫీస్ లో కవితక్క సమక్షంలో జాయిన్ అయ్యిన వారు గుండె దయానంద్ ముదిరాజ్,గుండె లక్ష్మి ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, ప్రభు ముదిరాజ్, ప్రభాకర్, స్వామీగౌడ్,ఘాపూర్,సయ్యద్,అక్బర్,అలీ,రాజు, అస్లాం,ప్రశాంత్, సువర్ణ ముదిరాజ్, పుష్పమ్మా, లక్ష్మి మరియు దాదాపు గా 100 మంది తెలంగాణ రక్షణ సేన పార్టీ లోకి కవితక్క ఆహ్వానించి వారికి పార్టీ కండువా కప్పడం జరిగింది మరియు శేరిలింగంపల్లి లో తెలంగాణ రక్షణ సేన పార్టీ ని పార్టీ సిద్ధాంతల్ని మరియు



పాంచజన్యం ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లి తెలంగాణ రక్షణ సేన పార్టీని ఇంకా బలోపేతంచేయాలి అని కవితక్క అందరికి సూచిం



చడం జరిగింది. ఈ కార్యక్రమం లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్,స్టేట్ జనరల్ సెక్రటరీ నవీన్ ఆచారి, కిషోర్,లావణ్య బండారి, సందీప్ మరియు TRS కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రీ ప్రైమరీ స్కూల్లో నులిపురుగుల నివారణ.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం దుబ్బ పల్లి గ్రామంలోని ప్రీప్రైమరీ స్కూల్లో గ్రామ సర్పంచ్ ఎరవెల్లి కృష్ణవేణి అధ్యక్షతన కార్యక్రమంలో పిల్లల ఆరోగ్య సంరక్షణలో భాగంగా నులిపురుగుల నివారణ మాత్రలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ ఏఎన్ఎం అంగన్వాడి టీచర్ ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్లు పిల్లలు పాల్గొన్నారు

# జోగిపేట గవర్నమెంట్ బాలికల పాఠశాలలో అల్బెండాజోల్ టాబ్లెట్స్ పంపిణి

- పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ చిట్టిబాబు







**మన సమగ్ర ప్రజావాణి జులై 13సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** నులిపురుగులు కడుపులో నట్ట పురుగుల నివారణకు చదువుకునే అమ్మాయిలకు ఎలాంటి ఆరోగ్య పరంగా సమస్యలు రాకుండా మనం ఆహారం తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవడం మన చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవడం మనం కూడా శుభ్రత పాటించడం లాంటివి చేయాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశాల మేరకు గవర్నమెంట్ బాలికల పాఠశాలలో 9వ తరగతి అమ్మాయిలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో అందోల్ జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు ) ప్రధాన ఉపాధ్యాయరాలు హేమలత డాక్టర్ శంకర్ నాయక్ అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది సిస్టర్స్ సుజాత మరియు ఆశ వర్కర్ శాంత మరియు సుజాత సిస్టర్స్ అలాగే గర్ల్స్ హై స్కూల్ టీచర్స్ అలాగే స్కూల్ పిల్లలు పాల్గొనడం జరిగింది.

# అండమాన్ లోని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన బొడ్డపాడు శ్రీ జగదీశ్వర సంఘము..యూత్



**పలాస ప్రజావాణి ప్రతినిధి** అండమాన్ నికోబార్ దీవుల్లో ఉన్న బొడ్డపాడు శ్రీ జగదీశ్వర సంఘం యూత్ ఆధ్వర్యంలో ఈరోజు టెన్త్ క్లాస్ మరియు12వతరగతి ఉత్తీర్ణ అయిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే స్పోర్ట్స్ పర్సన్ నేషనల్ ఆడిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు స్పోర్ట్స్ పర్సన్ లకు సన్మానం తో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభ ఉద్దేశించి యూత్ ప్రెసిడెంట్ బొడ్డు కాంతారావు , అలాగే గ్రామ జనరల్ సెక్రెటరీ బొడ్డపాడు ఢిల్లీ రావు , అలాగే యూత్ వైస్ ప్రెసిడెంట్ పోతనపల్లి కూర్మా రావు , యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతనపల్లి దుశ్యంతో అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు అందజేశారు... ఈ కార్యక్రమంలో బొడ్డు కాంతారావు( యూత్ ప్రెసిడెంట్)గేదెల ధర్మారావు ( యూత్ జనరల్ సెక్రెటరీ ) ఎం. వెంకటరావు( యూత్ క్యాషియర్ )మద్దిల శంకరరావు ( గ్రామ ప్రెసిడెంట్), బొడ్డపాడు ఢిల్లీ ( గ్రామ్ జనరల్ సెక్రెటరీ )పోతనపల్లి కూర్మారావు( యూత్ వైస్ ప్రెసిడెంట్), పోతనపల్లి దుష్యంత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, పోతనపల్లి సూర్యనారాయణ ( స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ )

# పోలీస్ కమిషనర్ రేట్ కు పేరు తేవడం హర్షణీయం

- సిపి.అంబర్ కిషోర్ ఝ.





**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి జూలై 13.**రామగుండం కమిషనరేట్ కు పేరు తేవడం హర్షనీయమని కమిషనర్ అంబర్ కిషోర్ ఝ అన్నారు.ఇటీవల మల్కాజగిరి పరిధిలో జరిగిన తెలంగాణ పోలీస్ మీట్ స్పోర్ట్స్ లో కూరపాటి శ్రీలత మూడు పతకాలను సాధించారు.ఆమెను రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి కిషోర్ అంబర్ ఝ, అడ్మిన్ సిపి కే శ్రీనివాస్,ఏఆర్ ఏసీపి ప్రతాప్,గోదావరిఖని ఏసీపి మడత రమేష్ సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..గతంలో హర్యానా రాష్ట్రంలో జరిగిన నేషనల్ పోటీల్లో పతకాలు సాధించడం జరిగిందని.మళ్లీ ఇటువంటి పతకాలను సాధించి కాళేశ్వరం జోన్కు పేరు తేవడం హర్షనీయమని అన్నారు.శ్రీలత రామగుండం కమిషనర్ రేట్ లో ఉండడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను సాధించాలి అని సిపి అన్నారు.

# నారాయణఖేడ్ ఎస్ఐఆర్ సమావేశం అనంతరం డాకూర్‌లో తేనీటి విందుకు హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు



**మన సమగ్ర ప్రజావాణి జులై 13సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** నారాయణఖేడ్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, అనంతరం అందోల్‌కు తిరిగి ప్రయాణంలో డాకూర్ గ్రామంలోని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుల జైపాల్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావుకు మంజుల జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై నాయకులతో ఆయన ఆత్మీయంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, నారాయణ, లింగాగౌడ్, చాపల వెంకటేశం, శంకరయ్య, సాయిలు, రఫీక్, రొయ్యల సత్యం, శేఖర్, దుర్గేష్, పరిపూర్ణం తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలి

- బంటు వెంకటేశ్వర్లు

**ప్రజావాణి మిర్యాలగూడ జులై13** మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో198 సర్వే నెంబరు గల భూమి ఆక్రమణకు గురి అవుతుందని మిర్యాలగూడ ఆర్డీవో కి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 198లో పోరంబోకు భూమి సుమారు 60 ఎకరాల భూమి ఉన్నది వారన్నారు ఆ భూమిలో కొంతమంది వ్యక్తులు పెద్దపెద్ద వృక్షాలను తొలగించి పెద్ద గుండ్లు రాళ్లు ను తొలగించి భూమిలోని మట్టిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని వారన్నారు అంతే కాకుండా



మట్టి ఎత్తిన తర్వాత ఆ భూమిని జెసిపి డోజర్లతో చదును చేసి కొంతమంది ఆ భూమిని ఆక్రమించుకుంటున్నారని వారు అన్నారు ఆ స్థలాన్ని ఆక్రమించుకొని స్వేచ్ఛగా అందులో పంటలేసి అనుభవిస్తున్నారని సర్వే నెంబరు 198లో పోరంబోకు భూమిని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక పైన స్వాధీనం చేసుకుని భూ బకాసురుల వద్ద నుండి ఆ భూమిని కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విజ్ఞప్తి చేసారు ఉన్నది ఇప్పటికే మన నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు లేక అనేక గ్రామాలలో ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలకు అవసరమైన స్థలాలు లేక చాలా గ్రామాల లోప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైందని వారన్నారు సర్వే నెంబర్ భూమిని పూర్తిస్థాయిలో ప్రభుత్వ అధికారులు పరిశీలన చేసి ఆ ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది మెమోరాండం .ఏ నరహరి, బి నాగరాజు, ఏ మంగమ్మ ,చిలకల గంగయ్య, పాల్గొన్నారు.

# జిల్లా కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు జర్నలిస్టులకు ఘన సన్మానం

- సీనియర్ జర్నలిస్టులు రామారావు, అశ్వక్, రమేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో అభినందన సభ





**పటాన్‌చెరు, జూలై 13 (ప్రజావాణి):** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులను సోమవారం పటాన్‌చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సీనియర్ జర్నలిస్టులు రామారావు, అశ్వక్, రమేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, మాజీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్దుల్ బాసిత్, జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు పర్వ శ్రీనాథ్, సంయుక్త కార్యదర్శులు కే. శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, ఈసీ సభ్యులు సయ్యద్ మజీద్ అలీ, మైకోటి శ్రీనివాస్ తదితరులను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో జర్నలిస్టులకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టులు సంఘటితంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.నూతన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో పాటు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. సభ్యుల సహకారంతో సంగారెడ్డి జిల్లా కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శ కమిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సీనియర్ జర్నలిస్టులు రామారావు, అశ్వక్, రమేష్, రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దులగుట్టలో గిరి ప్రదక్షణ.. పాల్గొన్న విప్ దంపతులు....

- సిద్ధేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం.
- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 13** జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూర్ శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రోజు నిర్వహించిన గిరి ప్రదక్షిణ మహోత్సవం భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ఆలయానికి చేరుకుని శ్రీ సిద్ధేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు స్వీకరించి , భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో "హర హర మహాదేవ" నినాదాలు చేస్తూ గిరి ప్రదక్షిణను నిర్వహించగా ఆలయ పరిసరాలు శివ నామ స్మరణతో మార్మోగాయి.అనంతరం ఏర్పాటు చేసిన సభలో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, కొడవటూర్ శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రాచీన మైనదని , ఈ ఆలయానికి విశేష ఆధ్యాత్మిక , చారిత్రక ప్రాధాన్యం ఉందన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి , ప్రభుత్వ పరంగా చేయూత అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని , ఆలయాల అభివృద్ధితో పాటు భక్తులకు సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను , సంస్కృతి సంప్రదాయాలను పరి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , ప్రజా ప్రతినిధులు , నాయకులు , అర్చకులు , వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన శివ భక్తులు , మహిళలు , యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆరుద్ర నక్షత్రం సందర్భంగా బీరంగూడ గుట్ట మల్లికార్జున స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

- అన్నదాన కార్యక్రమానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు
- పట్నం సునీత రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు





**అమీన్పూర్, జూలై 13 (ప్రజావాణి):**సోమవారం ఆరుద్ర నక్షత్రం కావడంతో రెండో శ్రీశైలంగా పేరుగాంచిన బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం రోజున ఆరుద్ర నక్షత్రం రావడం అత్యంత పవిత్రమైన సందర్భంగా భావించిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఆలయ అర్చకులు ప్రహ్లాద్ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ నిరంతరంగా అభిషేకాలు జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది చర్యలు చేపట్టారు.ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, సోమవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా పరమశివుడికి అభిషేకం చేస్తే విశేష పుణ్యఫలం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు భారీగా తరలివచ్చారని తెలిపారు. ఆలయంలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు రూ.1 లక్ష విరాళం అందించడం అభినందనీయమన్నారు. ధర్మకర్తల మండలి, దేవాదాయ శాఖ అధికారుల సమన్వయంతో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సతీమణి పట్నం సునీత మహేందర్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ కూడా స్వామి వారిని దర్శించుకుని అభిషేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**ప్రజావాణి మిర్యాలగూడ జులై 13:**మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు సాగునీరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈరోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , నియోజకవర్గంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ పనుల పురోగతి, వివిధ ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్‌లో ఉన్న పనులు, అలాగే రైతుల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన నూతన సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో విస్తృతంగా చర్చించారు అలాగే మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని అన్ని చెరువులు పూర్తి స్థాయిలో పెంచాలి అని అదేశించారు.. తద్వారా భవిషత్తులో రైతులకి బావులలో , బోర్లలో నీటి శాతం తగ్గకుండా ఉంటుంది అని సూచించారు. ఈ సందర్భంగా ప్రతి పనిని నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో చేపట్టాల్సిన కొత్త ఇరిగేషన్ ప్రతిపాదనలపై కూడా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో కలిసి మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో 11 కోట్లతో నిర్వహిస్తున్న ఎన్.ఎస్.పి లెఫ్ట్ కెనాల్ మరమ్మత్తు పనులనుఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని స్వయంగా తనిఖీ చేసి, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని కాలువ మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు సకాలంలో సాగునీరు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వ్యవసాయాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు... నియోజకవర్గంలోని ప్రతి రైతుకు సాగునీటి సౌకర్యం మెరుగుపడేలా నిరంతరం అధికారులతో సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్.సి మల్లికార్జున రావు , ఈ ఈ గోపినాథ్ గ, ఈ ఈ మనోహర్ , డి ఈ లు జే ఈ లు , ఏ ఈ తదితరులు పాల్గొన్నారు.

# SIR గడువును పొడిగించాలి

● బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్



**వీర్నపల్లి జూలై 13 ప్రజావాణి:**ఈ నెల లో ఓటర్లకు ఇచ్చిన SIR గడువు ముగుస్తుందని, అత్యధికశాతం ఓటర్లు గ్రామీణ ప్రాంతాల్లో అధికశాతం ఓటర్లు నిరక్షరాస్యులు కవాడంతో SIR ముగింపు తేదీని పొడిగించాలని వీర్నపల్లి బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లు వారి ఫామ్ వారు నింపడానికి ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందని, అట్లాగే 2002 ఓటర్ లిస్ట్ జన బహుళ్యంలో అందుబాటులో లేకపోవడం, మండలంలో ఎక్కువ మంది ప్రజలు వలసలు వెళ్లారని, ఉద్యోగస్తులపై విపరీతమైన ఒత్తిడి ఉండటం వలన పూర్తి చేయలేక పోతున్నారు. ఇంకా ఇతరాత్ర కారణాల దృశ్య గడువులోపు ప్రజలు ఫామ్స్ ఇవ్వకపోతే ఓటు హక్కును కోల్పోవాల్సి వస్తుందని. కావున గడువు తేదీనీ పొడిగించాలని బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ ప్రభుత్వాన్ని కోరారు. ఓటర్లు ఎక్కువ సంఖ్యలో అదే విధంగా బీఎల్ ఓ లు తక్కువ ఉండటం మూలంగా పూర్తి స్థాయిలో లక్ష్యం చేరుకోలేక పోతున్నారు. కాబట్టి ప్రజలకు బలమైన ఆయుధం ఓటే దాన్ని నిర్వీర్యం చేయకుండా గడువు తేదిని పొడిగించి. హెల్ప్ సెంటర్ లను ప్రజలకు అందుబాటులో ఉంచి SIR ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా ప్రభుత్వం సహకరించాలని ప్రశాంత్ కోరారు

## ప్రజా పాలన కార్యక్రమంలో కమిషనర్‌కు వినతి.. అమీన్పూర్-- బీరంగూడ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని శశిధర్ రెడ్డి విజ్ఞప్తి





**అమీన్పూర్, జూలై13 (ప్రజావాణి):** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అమీన్పూర్ సర్కిల్ పరిధిలో పర్యటించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి సృజనను అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. జయలక్ష్మి నగర్ కాలనీలోని శ్యామలకుంట చెరువు నుంచి ప్రతి వర్షాకాలంలో వర్షపు నీరు కాలనీల్లోకి చేరి రహదారులు జలమయమవుతున్నాయని ఆయన కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా బాక్స్ డ్రెయిన్ నిర్మించి వర్షపు నీరు నిరంతరాయంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బీరంగూడ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులను వెంటనే మంజూరు చేసి ప్రారంభించాలని, బీరంగూడ స్మశాన వాటికను అభివృద్ధి చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అమీన్పూర్--బీరంగూడ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందే వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన పోరాటం కొనసాగుతుందని శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ,మాజీ కౌన్సిలర్లు,కాలనీ అధ్యక్షులు, కాలనీ వాసులు, కేఎస్‌జీ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరాం ధనుంజయ చినబాబు జన్మదిన వేడుకలు పాల్గొన్న శ్రీరాం కృష్ణ పవన్





**జగ్గయ్యపేట జులై 13 మన ప్రజావాణి** యువ నాయకులు శ్రీరాం తాతయ్య సోదరులు శ్రీరాం ధనంజయ చినబాబు జన్మదిన వేడుకలను పేట పట్టణంలో పేదలతో కలిసి వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు. మొదటగా ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో టౌన్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఉమ్మర్ గారి వితరణతో జగ్గయ్యపేట పట్టణం మిట్టగూడెం మండల పరిషత్ సెంటర్ ఉర్దూ స్కూల్లోని సుమారు 65 మంది పిల్లలకు భోజనం చేసే ప్లేట్లు, గ్లాసులు మరియు రెండు వాటర్ క్యాన్లను యువ నాయకులు శ్రీరాం తాతయ్య గారి తనయులు శ్రీరాం కృష్ణ పవన్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసం వద్ద యూత్ సభ్యులు లొల్ల గోపి, నవీన్ వితరణతో సుమారు 155 మందికి దుస్తులను యువ నాయకులు శ్రీరామ కృష్ణ పవన్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందులో 110 మంది మహిళలకు చీరలు, 45 మంది పురుషులకు ప్యాంటు, షర్టులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే గుంజ నాగరాజ్ ఆధ్వర్యంలో, శ్రీ శివానంద సేవా సమితి వారి సహకారంతో భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, నియోజవర్గ మైనార్టీ అధ్యక్షులు అక్బర్,షేక్.మదార్ సాహెబ్, మైనేని రాధా,ఖాసిం, ఇజాజ్, సైదా నాయుడు, గుంజ నరసయ్య, నకరికంటి వెంకట్, అప్పారావు, అమ్మనబోయినరాని, పితాని, బబ్లూ, నాగుల్ మీరా(పి ఏ), షబ్బు, గురునాథం, త్రినాథ్, తోకల అశోక్, ఉద్దగిరి.గిరి గోపి, నీలం శివ,కోటి, రఫీ, కొత్త మాస్ రామారావు, రహీం, అజగర్, బాలే బాబు, అబూబకర్, తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులపై తుది నిర్ణయం...

- ఒక్కో పదవికి 10 మంది పోటీ..!
- పెద్ద ఎత్తున లాబీయింగ్..!
- మరో ఛాన్స్ కోసం..!
- ఎమ్మెల్యేలకు సైతం పదవులు..!



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 13** ఈ నెల 14న పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి హైదరాబాద్‌కు రానున్నారు. 15 లేదా 16 తేదీల్లో నటరాజన్ , సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా సమావేశ మై నామినేటెడ్ పదవుల నియామకం పై తుది నిర్ణయం. నామినేటెడ్ పదవుల విషయంలో ఎవరికి రెన్యువల్ చెయ్యాలి..? ఎవరిని పక్కన పెట్టాలి..? కొత్తగా ఎవరికి అవకాశం ఇవ్వాలి..? అనే అంశంపై పార్టీ , ప్రభుత్వ పెద్దల్లో పెద్ద ఎత్తున చర్చోప చర్చలు జరుగుతున్నాయి. పనితీరు ఆధారంగా నియామకాలు జరపాలని భావిస్తోన్న సీఎం రేవంత్..పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సమక్షంలో తుది నిర్ణయం తీసుకునే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ నెల 14న పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి హైదరాబాద్‌కు రానున్నారు.

ఒక్కో పదవికి 10 మంది పోటీ..

ఈ నెల 8న 37 మంది నామినేటెడ్ చైర్మన్ల రెండేళ్ల పదవీకాలం ముగిసింది. ఈ పదవులను దక్కించు కునేందుకు తాజా మాజీ చైర్మన్లు , అసలే పదవులు దక్కని లీడర్లు సైతం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పదవి ఉంటే ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ సౌకర్యం లభిస్తుంటుంది. మంత్రులు , అధికారుల వద్దకు ఈజీగా వెళ్లే అవకాశం ఉంటుంది. వీటికి తోడు ప్రభుత్వం కల్పించే వెహికల్ , గన్‌మెన్ సౌకర్యం తో రాజకీయంగా పరపతిపెరుగుతుంది. రాజకీయాల్లో మరింత ఎత్తుకు ఎదిగేందుకు వెసులుబాటు కలుగు తుంది. అందుకని చైర్మన్ పదవిని ఎలాగైనా దక్కించుకోవాలనే తపనలో లీడర్లు ఉన్నారు. దీంతో ఒక్కో పదవికి సుమారు 10 మంది వరకు పోటీ పడుతున్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగు తోంది.

పెద్ద ఎత్తున లాబీయింగ్...

చైర్మన్ పదవులను దక్కించుకోవాలని టార్గెట్‌గా పెట్టుకున్న లీడర్లు పెద్ద ఎత్తున పైరవీలు చేస్తున్నారు. ముందుగా జిల్లాకు చెందిన మంత్రుల మద్దతు కోసం ప్రయత్నిస్తున్నారు. ఆ తరువాత జిల్లా ఇంచార్జ్ ల మనస్సు గెలుచుకునేందుకు తంటాలు పడుతున్నారు. ఈ రెండు చోట్ల లైన్‌క్లియర్ అయిన వెంటనే ప్రభుత్వం లోని కీలక నేతల ఆశీస్సుల కోసం లాబీయింగ్ చేస్తున్నారు. కొందరు నేరుగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరైతే ఏకంగా ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నట్లు తెలిసింది. పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , ఏఐసీసీలోని కీలక నేతలు మల్లికార్జున ఖర్గే , కేసీ వేణుగోపాల్ వద్దకు వెళ్లి పదవి ఇప్పించాలని ప్రాధేయ పడుతున్నట్టు తెలిసింది.

మరో ఛాన్స్ కోసం...

తాజా మాజీ చైర్మన్లు అందరూ మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఇందులో కొందరికి మాత్రమే రెన్యువల్ చేసే అవకాశం ఉంది. చైర్మన్ హోదాలో సదరు నాయకుడు పని తీరు ఆధారంగా మరోసారి అవకాశం ఇవ్వాలని సీఎం భావిస్తున్నట్టు తెలిసింది. అదే సంస్థకు చైర్మన్ పదవి ఇవ్వాలా..? లేక మరో సంస్థ బాధ్యతలు అప్పగించాలా..? అనే అంశంపై ఆరా తీస్తున్నట్టు సమాచారం. కొందరు పాత సంస్థలో మరోసారి పని చేసేందుకు మొగ్గు చూపు తుండగా , మరికొందరు కొత్త సంస్థలో పని చేసేందుకు చొరవ చూపు తున్నట్టు ప్రచారం జరుగు తున్నది.

ఎమ్మెల్యేలకు సైతం పదవులు...

ఈసారి నామినేటెడ్ పదవుల భర్తీలో ఎమ్మెల్యేలు సైతం జాబితాలో ఉండే అవకాశం ఉంది. ప్రధానంగా ఆర్టీసీ , సివిల్ సప్లయ్ కార్పొరేషన్ లాంటి కీలక సంస్థల చైర్మన్ పదవులు ఇచ్చే చాన్స్ ఉందని ఓ సీనియర్ మంత్రి వెల్లడించారు. గతంలో సివిల్ సప్లయ్ కార్పొరేషన్ పదవిని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌కు కేటాయించారు. కానీ ఆయన ఆ పదవిని తీసు కునేందుకు ఆసక్తి చూప లేదు. మంత్రి పదవి కోసం ఆశలు పెట్టుకున్న ఎమ్మెల్యేలకు కీలకమైన సంస్థలకు చైర్మన్లుగా నియమించే చాన్స్ ఉంది. "ఈసారి పెద్ద మొత్తంలో నామినేటెడ్ పదవుల భర్తీ ఉంటుంది. చైర్మన్లు , వైస్ చైర్మన్లు , డైరెక్టర్లను సైతం ప్రకటించవచ్చు' అని ఓ సీనియర్ మంత్రి వెల్లడించారు.

# డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఆవాల నరహరి చకినాల రామ్మోహన్ ఎన్నిక





**జమ్మికుంట జూలై 13 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ రోడ్డు లోని కృషి భవన్‌లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పదహారవ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగిందిఅనంతరం జిల్లా కమిటీ ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా ఆవాల నరహరి ప్రధాన కార్యదర్శిగా చకినాల రామ్మోహన్ ఉపాధ్యక్షులుగా ఏ దామోదర్ హుమేరా జబీన్ టి.తిరుపతి గౌడ్ కార్యదర్శులుగా ఏ.శ్రీనివాస్ ఆర్. శంకరయ్య, బి రమేష్, ఎస్. చక్రధర్ ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా యు శంకర్ సభ్యులుగా యంసత్యనారాయణ రెడ్డి బి.శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి రాజిరెడ్డి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె నారాయణ రెడ్డి ఎం రఘుశంకర్ రెడ్డి పూర్వ రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రమౌళిహాజరయ్యారు ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా బి. శ్యామ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన అవాల నరహరిచకినాల రామ్మోహన్ మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డీటీఎఫ్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కరీంనగర్ జిల్లాలోని ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారుఅదేవిధంగా రాష్ట్ర కౌన్సిలర్‌లుగా ఈక్రిందివారుఎన్నుకయారు నారాయణరెడ్డి రఘుశంకర్ రెడ్డీరాజిరెడ్డి ఈశ్వర్ రెడ్డి దేవేందర్ తూముల తిరుపతికేషన్.రెడ్డిసంపతిరాజమౌళి సముద్ర లా అంజయ్యజయప్రద గౌతమీసదానందం రాంకిరన్ అరుణ నరసింహరెడ్డి మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- పరీక్షలు,మందుల పంపిణీ.
- బీపీ పరీక్ష చేయించుకుని అవగాహన కల్పించిన సర్పంచ్.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జులై 13**రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో సుందిల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామంలోని వివిధ కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు,ఉచిత మందులను పొందారు. శిబిరంలో సీజనల్ జ్వరాలు,దగ్గు,జలుబు, రక్తపోటు,మధుమేహం తదితర ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి స్వయంగా రక్తపోటు బీపీ పరీక్ష చేయించుకుని ఆరోగ్య పరీక్షల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్య బృందం, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**ప్రజావాణి శాయంపేట :** మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో సర్పంచ్ వైనాలా విజయ కుమారస్వామి మరియు గ్రామ పాలకవర్గం సభ్యుల సహకారంతో రూపాయలు 25 వేల విలువైన నాలుగు సోలార్ సిసి కెమెరాల కోసం సిఐ సుధాకర్ రెడ్డి మరియు ఎస్సై పరమేష్ సమక్షంలో సీసీ కెమెరాలు డెమోన్ట్రేషన్ నిర్వహించారు ప్రతి గ్రామ పెద్దలు ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని ఒక్క కెమెరా ఎంతోమంది పోలీసులతో సమానమని అన్నారు కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరస్తులను పట్టుకోవడం సులభం అవుతుందని సీఐ మరియు ఎస్ఐ అన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ పురస్కారం అందుకున్న రీడ్స్ సంస్థ అధ్యక్షులు థియో స్టీపెన్స్.





**చిత్తూరు జూలై 13** దళిత ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన 40వ స్నాతకోత్సవం సందర్భంగా రీడ్స్ సంస్థ అధ్యక్షుడు డైరెక్టర్ థియో స్టీపేన్స్, కి ప్రతిష్టాత్మకమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ పురస్కారం ప్రధానం చేయడం జరిగింది. ఈ పురస్కారాన్ని వైస్ ఛాన్సర్ ఆచార్య డాక్టర్ కృపాచారి, మరియు చైర్ పర్సన్ డాక్టర్. స్వర్ణలత గారిచే జూలై సోమవారం 13వ తేదీన గుంటూరులో జరిగిన కార్యక్రమంలో థియో స్టీపేన్స్ కి అందజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ పురస్కారాన్ని అందుకున్న థియో స్టీఫన్స్ దళితులు, గిరిజనులు, మహిళలు, బాలికలు, దివ్యాంగులు,విద్య, సాధికారిక నాయకత్వం, వికాసం, ఆరోగ్యం, హక్కుల పరిరక్షణ, మరియు సామాజిక అభివృద్ధి రంగాల్లో ప్రతిభ కనబరచి విశిష్ట సేవలను అందించినందుకు ఆయనను గుర్తించి ఈ జాతీయ పురస్కారం ప్రధానం చేయడం జరిగింది. జాతీయ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా థి స్టీఫన్స్, మాట్లాడుతూ ఈ గౌరవం వ్యక్తిగతంగా నాకు మాత్రమే కాదు, సమాజ మార్పు కోసం జీవితాన్ని అంకితం చేసిన రీడ్స్ వ్యవస్థాపకులు దివంగత శ్రీ మార్టిన్ లూథర్ స్టీఫెన్స్ ఆశయాలకు మా రీడ్స్ బృందానికి, భాగస్వామ్య సంస్థలకు చిత్తూరు జిల్లా ప్రజలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్య, సమానత్వం, సామాజిక న్యాయం,దళిత సాధికారత కోసం మా సేవలను మరింత విస్తృతం చేస్తామని అన్నారు. అనంతరం రీడ్స్ సంస్థ సభ్యులకు భాగస్వామ్య సంస్థలకు, శ్రేయోభిలాషులకు, మరియు చిత్తూరు జిల్లా ప్రజలు థియో స్టీఫెన్స్ కి పలువురు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## నక్కలపేటలో మొసలి కలకలం

- భయాందోళనలో ప్రజలు



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ధర్మపురి జూలై 13 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలో మొసలి కలకలం సృష్టించింది. మండల పరిధిలోని నక్కలపేట గ్రామ సమీపంలో గల ప్రధాన రహదారిపై ఒక భారీ మొసలి ప్రత్యక్షం కావడంతో స్థానికులు, వాహనదారులు ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు లోనయ్యారు. సాయంత్రం వేళ ఆ రహదారి గుండా వెళ్తున్న వాహనదారులకు ఈ మొసలి కంట పడింది. రోడ్డు దాటుకుంటూ పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల్లోకి అది వెళ్తుండటాన్ని గమనించిన స్థానికులు భయంతో పరుగులు తీశారు. ఈ ప్రాంతంలో మొసలి సంచరిస్తుండటంతో ముఖ్యంగా పొలం పనులకు వెళ్లే రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీకటి పడితే రోడ్డుపై నడవడానికే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు జంకుతున్నారు. రహదారిపై మొసలి సంచరిస్తున్న సమాచారం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఎప్పుడు ఎటువైపు నుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఈ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. కాబట్టి, అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, సదరు మొసలిని పట్టుకుని సురక్షిత ప్రాంతానికి తరలించాలని నక్కలపేట గ్రామస్థులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఓదెల మల్లికార్జున స్వామి అగ్నిగుండ మహోత్సవంలో భక్తుల భారీ రద్దీ

- అగ్నిగుండంలో పాల్గొనే అవకాశం దక్కలేదంటూ పలువురు భక్తుల ఆవేదన








**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 13:** పెద్దపల్లి జిల్లాలోని ప్రసిద్ధ శ్రీ ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన అగ్నిగుండ మహోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అగ్నిగుండంలో పాల్గొనేందుకు భక్తులు భారీ సంఖ్యలో క్యూలైన్లలో వేచి ఉన్నారు.అయితే, అగ్నిగుండంలో పాల్గొనేందుకు టిక్కెట్లు పొందినప్పటికీ తమకు అవకాశం కల్పించలేదని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి 2 గంటల నుంచే క్యూలో నిల్చున్నప్పటికీ చివరకు అగ్నిగుండంలో పాల్గొనే అవకాశం దక్కకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యామని తెలిపారు.ప్రతి సంవత్సరం కోర్కెలు నెరవేరుతాయనే విశ్వాసంతో అగ్నిగుండ మహోత్సవంలో పాల్గొంటామని, ఈసారి భక్తుల రద్దీకి అనుగుణంగా సరైన ఏర్పాట్లు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయని వారు పేర్కొన్నారు.అగ్నిగుండ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ, దేవస్థానం అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మరింత సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని, టిక్కెట్లు పొందిన ప్రతి భక్తికి అగ్నిగుండంలో పాల్గొనే అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు.

## ప్రజావాణికి 103 ఫిర్యాదులుప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి:





**రంగారెడ్డి జిల్లా: (ప్రజావాణి) జూలై 13:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం (103) ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 23, ఇతర శాఖలకు 80, మొత్తం 103 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కె.కిరణ్మయి, కె.చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

- వివిధ ప్రాంతాల ప్రజల నుండి 113 అర్జీల స్వీకరణ.
- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 13**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 113 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 56 , హౌసింగ్ 10 , మున్సిపాలిటీ 7 , సర్వే ల్యాండ్ 5 , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 4 , సంక్షేమ శాఖ 4,జిల్లా పరిషత్ 4 , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు 3 , విద్యాశాఖ 3 , వైద్య ఆరోగ్య శాఖ 3 , వ్యవసాయ 2 , ఉపాధి కల్పన 2 , పంచాయతీ 2 , సమాచార శాఖ , ఇరిగేషన్ , ట్రాన్స్ పోర్ట్ , పశు సంవర్ధక శాఖ , ఫుడ్ సేఫ్టీ , ఫిషరీస్ , కోపరేటివ్ , అటవీ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ కలెక్టర్ కృతిక , జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జెడ్పీ సీఈఓ శోభా రాణి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును అవమానించిన రాజకీయ ద్రోహంపై బీఆర్ఎస్ భారీ నిరసన





**శేరిలింగంపల్లి,జూలై 13(మన సమగ్ర ప్రజావాణి పేపర్):-**ప్రజా తీర్పును అవమానిస్తూ పార్టీ మారిన రాజకీయ వైఖరిని నిరసిస్తూ లింగంపల్లిలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు పొట్ల నరేందర్ యాదవ్, విజయ్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేరి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా,దీనిని రాజకీయ ద్రోహంగా నిరసిస్తూ బొబ్బ నవతా రెడ్డి, పొట్ల నరేందర్ యాదవ్,విజయ్ రెడ్డి ముగ్గురూ కలిసి ప్రతీకాత్మకంగా కేక్ కట్ చేశారు.అనంతరం కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, పార్టీ ఫిరాయింపు రాజకీయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై నమ్మకంతో ఓటు వేసి గెలిపిస్తే, వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజా తీర్పును తాకట్టు పెట్టారని ఆరోపించారు. శేరిలింగంపల్లి ప్రజలు ఈ రాజకీయ ద్రోహాన్ని మర్చిపోరని, సరైన సమయంలో ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు."ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాల్సిన నాయకులు, తమ వ్యక్తిగత వ్యాపారాలు, రాజకీయ ప్రయోజనాల అభివృద్ధికే ప్రాధాన్యం ఇస్తున్నారు" అని నాయకులు విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ గౌడ్, జమ్మర్ భాయ్, ముజ్జు,కె.రాములు,రాజమల్ల శ్రీనివాస్,కృష్ణ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్, సత్యనారాయణ యాదవ్తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,యువజన నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ విద్యార్థులకు మాత్రలు పంపిణీ

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ మండల విద్యాధికారి ప్రేమలత
- డాక్టర్ చందన డాక్టర్ మహోన్నత పటేల్ డాక్టర్ బిందు డాక్టర్ కార్తీక్ డాక్టర్ సంధ్యారాణి డాక్టర్ సంధ్య





జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఆల్బెండజోల్ 44 ప్రభుత్వ పాఠశాలలు 56 అంగన్వాడీ కేంద్రాలు17 ప్రైవేట్ పాఠశాలలు1ప్రభుత్వ జూనియర్ కళాశాల1 ప్రైవేటు జూనియర్ కళాశాల1 ప్రభుత్వ డిగ్రీ కళాశాల2 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేయడం జరిగిందిప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ ఆల్బెండజోల్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారుమాత్రలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు ఈనెల 20 వ తేదీ (ఎం ఓ పి యు పి డి ఏ వై)నాడు వేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ మండల విద్యాధికారి ప్రేమలత కౌన్సిలర్ మాచర్ల రాజుడాక్టర్ చందన డాక్టర్ మహోన్నత పటేల్ డాక్టర్ బిందు డాక్టర్ కార్తీక్ డాక్టర్ సంధ్యారాణి డాక్టర్ సంధ్య ప్రధానోపాధ్యాయుడు బాదం సురేష్ ,సూపర్వైజర్ సదానందం వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది

## అక్రమాలకు అడ్డాగా మంథని తహసిల్దార్ కార్యాలయం

- కాగితాల్లో రైతును కడ తేర్చిన సంఘటన మరువక ముందే తెరపైకి మరో భూవివాదం
- ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు
- రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తీరుపై రైతుల ఆందోళన







**మంథని నియోజక వర్గం, జూలై 13, ప్రజావాణి:**మంథని తహసిల్దార్ కార్యాలయంలో చిత్ర విచిత్రమైన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. మొన్నటికి మొన్న ఖానాపూర్ శివారు రైతును కాగితాల్లో చంపేసి వీరాసర్ చేసిన రెవెన్యూ అధికారులు ఇప్పుడు ఉప్పట్ల శివారు రైతుల భూమిని రికార్డుల నుంచి తొలగించి మరో వివాదానికి తెర లేపారు. రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ ఆక్ట్ ప్రకారం పని చేస్తున్నారా? లేక ఇతరుల పలుకుబడికి ప్రలోభాలకు లోబడి పని చేస్తున్నారా? అర్థం కాని పరిస్థితి ఉంది. ఒక ఇన్కమ్ సర్టిఫికెట్స్ కావాలంటే సవా లక్ష ప్రశ్నలు స్పందించే రెవెన్యూ సిబ్బంది పట్టా భూములను హక్కుదారులకు తెలియకుండానే రికార్డుల నుంచి తొలగించి చరిత్ర సృష్టించారు. మంథని మండలం లోని రైతులు ధరణి నుంచి భూభారతి వరకు తమ భూమిని వారానికి ఒకసారి చెక్ చేసుకోవలసిన అభద్రత పరిస్థితిలో ఉన్నారు.

**నోటీసులు ఇవ్వకుండానే ఆన్లైన్లో భూమిని తొలగించారు**

మంథని మండలం పోతారం గ్రామానికి చెందిన పుల్లె చంద్రయ్య, చిన్నయ్య, పద్మలకు ఉప్పట్ల శివారులో సర్వేనెంబర్ 186 లో సాగు భూమి ఉన్నది. సదరు భూమిని రైతులు 1985లో కొనుగోలు చేశారు. 1992లో పట్టాదారు పాస్ పుస్తకాలు పొందారు. తమ భూమిని సర్వే చేసి పార్టిషన్ చేసి హద్దులు నిర్ణయించాలని గత మూడేళ్లుగా మంథని తాసిల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు, కాళ్లు అరిగేలా తిరుగుతున్నామని రైతులు తెలిపారు.అయినా తాసిల్దారులు,ఆర్ఐలు, సర్వేర్లు మారుతున్నారు తప్ప తమ భూమిని మాత్రం సర్వే చేయలేదని వాపోయారు. ఈ క్రమంలోని గత శుక్రవారం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి రికార్డులు చెక్ చేయమనగా తమ భూమి నుంచి 15 గంటలు తొలగించినట్లు నిర్ధారణ అయిందని రైతులు తెలిపారు. అలాగే తమ భూమి లోంచి మరో 17 గంటల భూమిని తొలగించేందుకు ప్రపోజల్ పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై సోమవారం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి తహసిల్దారు నిలదీస్తే పొంతన లేని సమాధానం చెబుతున్నారని అన్నారు. తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది కొందరు పలుకుబడి కలిగిన వ్యక్తులు కలిసి తమ పక్కనే ఉన్నటువంటి 185 సర్వే నెంబర్లోకి భూమిని బదలాయించాలని చూస్తున్నారని అనుమానాలు వ్యక్తం చేశారు. తాసిల్దార్ నుంచి తమకు సరైన సమాధానం రాకపోవడంతో నిరసనగా రైతులు కార్యాలయం గేటు వద్ద బైఠాయించారు. రైతుల వద్దకు మంథని పోలీసులు చేరుకొని సమస్యను పరిష్కరిస్తామని సర్ది చెప్పారు. వారం రోజుల్లో సర్వే చేసి సమస్యను పరిశీలిస్తామని తహసిల్దార్ రైతులకు చెప్పడంతో నిరసన విరమించారు. దీంతో మంథని తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పనితీరు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న పరిణామాలపై రైతు సంఘాల నుండి, ప్రజా సంఘాల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఉచిత వైద్య శిబిరంతో 210 మందికి వైద్య సేవలు

- బాలవికాస ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లిలో మెగా హెల్త్ క్యాంప్
- బాలవికాససెంటర్ మేనేజర్ పబ్బు సులోచన








**జమ్మికుంట జులై 13 (ప్రజావాణి)** వైద్య చికిత్స కోసం ఆస్పత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గజ్జెల మొగిలయ్య అన్నారు బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో సోమవారం పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారుఈ సందర్భంగా న్యూరో ఫిజీషియన్ డాక్టర్ భరత్ మాట్లాడుతూ పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని సూచించారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే వైట్ ఫుడ్స్‌ను తగ్గించి పోషక విలువలు కలిగిన రంగురంగుల ఆహారాన్ని తీసుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారుజనరల్ సర్జన్ డాక్టర్ మహిపాల్ మాట్లాడుతూ జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల యువతలో ఊబకాయం పెరుగుతోందని శరీర బరువును నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా నియంత్రించుకోవాలని తెలిపారు గైనకాలజిస్ట్ డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యానికి సంబంధించిన మూఢనమ్మకాలను విడనాడాలని యుక్తవయసు బాలికలు పోషకాహారం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 14 సెంటర్ల పరిధిలోని 180 గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ దాదాపు రూ. 2 కోట్ల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారుఉప సర్పంచ్ రాపర్తి సంధ్య–కొమురయ్య మాట్లాడుతూ ఈ శిబిరంలో సుమారు 210 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, రూ. 45 వేల విలువైన మందులను పంపిణీ చేసిన ఆదిత్య ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బాలవికాస చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారుఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుష్మ, కరోబార్ రాపర్తి శ్రీకాంత్ గ్రామ పాలకవర్గ సభ్యులు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి పీఆర్‌వోలు రఫిక్ దుర్గాప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది అనిల్ రావు మహేష్ శ్రావణ్ రంజిత్ సుచిత్ర సంతోషిని పూజతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ముత్తారం దేవస్థాన భూమిలో రోడ్డు నిర్మాణంపై వివాదం

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన స్పెషల్ బ్రాంచ్ పోలీసులు

**ముదిగొండ జులై 13 ప్రజావాణి ప్రతినిధి** ముత్తారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి చెందిన భూమిలో రోడ్డు నిర్మాణం జరుగుతోందన్న ఆరోపణల నేపథ్యంలో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు సోమవారం గ్రామానికి చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.గ్రామ యువత, స్థానికుల నుంచి వివరాలు సేకరించిన పోలీసులు రోడ్డు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. దేవస్థాన భూమిని రోడ్డు నిర్మాణం పేరుతో ఆక్రమిస్తున్నారని, పక్కనే ఉన్న ప్రైవేట్ భూమిని వదిలిపెట్టి దేవాదాయ శాఖ భూమి నుంచే రోడ్డు వేస్తున్నారని గ్రామ యువత ఆరోపించింది.రోడ్డు నిర్మాణంలో ఇరువైపులా సమానంగా భూమి తీసుకోవాల్సిన నిబంధనలను పాటించకుండా దేవస్థాన భూమి వైపే ఎక్కువగా భూమిని వినియోగిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. దీంతో దేవస్థాన ఆస్తి అన్యాయంగా కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, దేవస్థాన భూమిని పరిరక్షించాలని గ్రామ యువత స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు విజ్ఞప్తి చేసింది.

# గంజాయి అక్రమంగా రవాణా చేసే వ్యక్తికి రిమాండ్

**ప్రజావాణి శాయంపేట** అధికారుల ఉత్తర్వుల మేరకు సిబ్బందితో హైవే రోడ్డుమీద పెట్రోలింగ్ చేస్తూండగా మందారిపేట బస్టాండ్ వద్ద అరుణ్ దాస్ ఒడిశా అను వ్యక్తి అనుమానంగా కన్పించగా వెళ్లి తనిఖీ చేయగా తన బాగులో 4.749గ్రాం గంజాయి ఉంది దాని విలువ సుమారు 240000/– రూపాయలు ఉంటుందని తెలుపగా గంజాయి స్వాధీనం చేసుకొని అతనిని విచారించగ అతను పెయింటింగ్ చేస్తే వచ్చే డబ్బులు సరిపోవడం లేదని ఒడిశా నుండి గోవా వెళ్లి గంజాయి కొనుక్కొని వస్తున్నానని తెలుపగా అరుణ్ దాస్ ని అదుపులోకి తీసుకొని శాయంపేట ఎస్సై జక్కుల. పరమేశ్వర్ కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందిద

# డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ కు అంతర్జాతీయ వేదికపై ఘన సన్మానం

- 60 పుస్తకాల రచయిత్రి డాక్టర్ కందిపి రాణి ప్రసాద్ కు అంతర్జాతీయ సత్కారం.

**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** మూడవ తెలుగు అంతర్జాతీయ మహిళా రచయితల మహాసభల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ కన్నీటి రాణీ ప్రసాద్ విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. దేశ, విదేశాల నుంచి సుమారు వెయ్యి మంది మహిళా కవయిత్రులు, రచయితలు పాల్గొన్న ఈ మహాసభల్లో ఆమెకు ప్రత్యేక ఆహ్వానం అందడమే కాకుండా, ఒక కీలక సెషన్‌కు అధ్యక్షత వహించే అవకాశం లభించింది.

**"పాతికేళ్ల మహిళా అభ్యుదయం స్త్రీ సాధికారత"**

అనే అంశంపై నిర్వహించిన సెషన్‌కు అధ్యక్షత వహించిన డాక్టర్ కన్నీటి రాణీ ప్రసాద్, 14 మంది కవయిత్రులతో కవితా వాచనం నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత చేతుల మీదుగా డాక్టర్ కన్నీటి రాణీ ప్రసాద్‌కు ఘన సన్మానం జరిగింది. ఆమె ఇప్పటివరకు 60 పుస్తకాలతో పాటు 60 బాలసాహిత్య గ్రంథాలను రచించి సాహిత్య రంగంలో విశిష్ట సేవలు అందించారు.విజయవాడలో జరుగుతున్న ఈ ప్రతిష్ఠాత్మక మహాసభల్లో సిరిసిల్ల జిల్లా నుంచి పాల్గొని సన్మానం అందుకోవడం జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది.ఈ మహాసభలకు మండలి బుద్ధ ప్రసాద్, డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# దానయ్య కుటుంబ పరిస్థితి హృదయ విదారకం

- ప్రమాద పరిస్థితిని తారుమారు చేసిన మాజీ మంత్రి అప్పలరాజు పై చర్యలకు ఆదేశం
- నీతి మాటలు వల్లించడంలో మంత్రి అప్పలరాజు ఘనుడు
- డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ చేసిన ఘనత వైసీపీ ది
- పార్టీ తరపున పది లక్షల రూపాయల నష్ట పరిహారం
- దానయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండ
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు, ఎమ్మెల్యే గౌతు శిరీష వెల్లడి







**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఇటీవల మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు కుమారుడు అరవ్ చేసిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గొర్రెల కాపరి దానయ్య కుటుంబ పరిస్థితి చూస్తే హృదయ విదారకంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి, శ్రీకాకుళం ఇన్చార్జి మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష తో కలిసి దానయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు దానయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున పది లక్షల రూపాయలు పరిహారం అందిస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు కుమారుడు చేసిన ప్రమాదాన్ని తారుమారు చేస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం దారుణమన్నారు. మాజీ మంత్రి అప్పలరాజుపై చట్టపరమైన చర్యలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అనేక సంఘటనలను రాజకీయంగా మాట్లాడే అప్పలరాజు సొంత కుమారుడు చేసిన తప్పును కప్పిపుచ్చటానికి ప్రయత్నం చేయటం ఆక్షేపించదగిన విషయం కాదన్నారు. నీతి మాటలు వల్లించే అప్పలరాజు రోడ్డు ప్రమాద సంఘటనను తప్పుదోవ పట్టించటం బాధాకరమైన విషయం అన్నారు. వైసిపి నాయకుల పరిస్థితిని గమనించినట్లయితే గతంలో డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును కాపాడిన చరిత్ర వైసీపీకి ఉందన్నారు. ఇద్దరు చిన్నపిల్లలతో, భార్య, వయోభారంతో ఉన్న తల్లి గొర్రెల కాపరి దానయ్య ఆకస్మిక మృతితో వారి కుటుంబం అనాధలా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు దానయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించమని పంపించడం జరిగిందన్నారు. ప్రమాదం చేసిన మంత్రి కుమారుడుని మార్చి వేరొక వ్యక్తిని కేసులో ఇరికించే ప్రయత్నం చేసిన మంత్రి తప్పిదాన్ని పోలీసులు ఇప్పటికే గుర్తించడం జరిగిందన్నారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటనపై ఇప్పటికే పోలీసు వ్యవస్థ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు తెలిపారు. మంత్రి గారితో పాటు స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారూ

# గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

- ట్రాఫిక్ సి ఐ శ్రీనివాస్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 13:** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం గాయత్రి డిగ్రీ ఒ పీజీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, రోడ్డు టాక్స్ తదితర అవసరమైన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా వాహనం నడపడం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేక్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. వాహనదారులు ఎడమవైపునే ప్రయాణిస్తూ, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే జీబ్రా క్రాసింగ్‌లు, పాఠశాలల పరిసరాలు, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పాదచారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.అమ్మాయి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అపరిచితులతో మొబైల్ ఫోన్‌లలో చాటింగ్ చేయడం, వ్యక్తిగత ఫొటోలు లేదా వివరాలను పంచుకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. తెలియని నంబర్ల నుంచి అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాలు వచ్చిన వెంటనే షీ టీమ్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే. రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ మన భవిష్యత్తు రక్షణ మున్సిపల్ కార్యాలయంలో నీటి రక్షణ పై జల ప్రతిజ్ఞ

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్






**జమ్మికుంట జులై 13 ( ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో నీటి రక్షణ పై జల ప్రతిజ్ఞ చేసిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూనీటిని పొదుపుగా వాడతాననిదానిని తెలివిగా ఉపయోగిస్తానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను,నీటిని సక్రమంగా వినియోగిస్తానని కూడా నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను,నేను నీటి ప్రతి చుక్కను సంరక్షిస్తాను మరియు'జల్ శక్తి అభియాన్ వర్షాన్ని పట్టుకోండి'ప్రచారాన్ని ప్రోత్సహించడంలో నా పూర్తి సహకారాన్ని అందిస్తాము.నేను నీటిని ఒక అమూల్యమైన వనరుగా భావించిఆ అవగాహనతోనే దానిని ఉపయోగిసాను.నీటిని తెలివిగా ఉపయోగించి వృధా చేయకుండా ఉండేలా నా కుటుంబ సభ్యులను స్నేహితులను పొరుగువారిని ప్రోత్సహిస్తానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను.ఈ గ్రహం మనదిమనమే దీనిని కాపాడిమన భవిష్యత్తును సురక్షితంచేసుకోగలము.కలిసికట్టుగా మనం జల ఉద్యమాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మారుద్దాం అని ప్రతిజ్ఞ చేసి పట్టణ ప్రజలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో నీరు పొదుపుగా వాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మేనేజర్ జి రాజిరెడ్డి పి పి ఓ శ్రీధర్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ వార్డు ఆఫీసర్స్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారురాజు రోడ్డు ప్రమాద సంఘటనను తప్పుదోవ పట్టించటం బాధాకరమైన విషయం అన్నారు. వైసిపి నాయకుల పరిస్థితిని గమనించినట్లయితే గతంలో డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును కాపాడిన చరిత్ర వైసీపీకి ఉందన్నారు. ఇద్దరు చిన్నపిల్లలతో, భార్య, వయోభారంతో ఉన్న తల్లి గొర్రెల కాపరి దానయ్య ఆకస్మిక మృతితో వారి కుటుంబం అనాధలా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు దానయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించమని పంపించడం జరిగిందన్నారు. ప్రమాదం చేసిన మంత్రి కుమారుడుని మార్చి వేరొక వ్యక్తిని కేసులో ఇరికించే ప్రయత్నం చేసిన మంత్రి తప్పిదాన్ని పోలీసులు ఇప్పటికే గుర్తించడం జరిగిందన్నారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటనపై ఇప్పటికే పోలీసు వ్యవస్థ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు తెలిపారు. మంత్రి గారితో పాటు స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారూ

# గ్రామ అభివృద్ధి పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత

- వర్షాకాలంలో మంచి నీరు కలుషితం-కాకుండా చర్యలు చేపడుతున్నాం
- దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం
- ఉపసర్పంచ్ జక్కుల నరేష్

**వీర్నపల్లి జూలై 13 ప్రజావాణి:** వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వీర్నపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామంలోని డ్రైనేజీల వెంబడి పెరిగిన గడ్డి, కలుపు మొక్కలను తొలగించేందుకు గడ్డి మందు పిచికారీ చేయించడం జరుగుతుందని గ్రామ ఉప సర్పంచ్ జక్కుల నరేష్ అన్నారు వర్షాకాలంలో డ్రైనేజిలు పరిశుభ్రంగా ఉండి వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు, దోమలు ఇతర క్రిమికీటకాల పెరుగుదలను నివారించేందుకు ఈ చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.వీర్నపల్లి గ్రామ పంచాయతీ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని ఉప సర్పంచ్ జక్కుల నరేష్ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి,గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి సరఫరా, పరిశుభ్రతకు వీర్నపల్లి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.






## CHANGE OF NAME

I, **DUDA AKSHAYA** (old name) D/o DUDA BUMAIAH, H.No 1-98 PATHAGUDUR VILLAGE, ENDAPALLI MAN-DAL, JAGTIAL DISTRICT, TELANGANA, 505416 shall hence forth be known as,

NEW NAME
**DUDA RAJAKUMARI**
D/o **DUDA BUMAIAH** for All purpose

| | | |
|---|---|---|
| Old Name | : | DUDA AKSHAYA |
| New Name | : | DUDA RAJAKUMARI |
| Father's Name | : | DUDA BUMAIAH |
| Address | : | H.No 1-98, PATHAGUDUR VILLAGE, ENDAPALLI MAN-DAL, JAGTIAL DISTRICT, TELANGANA, 505416 |

I declare that **DUDA AKSHAYA** and **DUDA RAJAKUMARI** is one and the same person.
Henceforth, I shall be known as **DUDA RAJAKUMARI** for all purpose.

Place : Jagtial
Date : ____________

Sd/-
DUDA RAJAKUMARI
(Applicant)



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# మహిళను వేధించిన కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు




మద్దూర్, జూలై 13: మహిళను వేధించి బెదిరించిన కేసులో నిందితుడికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ చేర్యాల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ బానోత్ శ్రీరామ్ సోమవారం తీర్పు వెలువరించారు. మద్దూర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ధారావత్ దీప్లా నాయక్‌కు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 1,500 జరిమానా విధించారు. 2013లో మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 167/2013 (సెక్షన్లు 504, 509, 506 ఐపీసీ) కేసులో విచారణ అనంతరం ఈ తీర్పు వెలువడింది. ప్రభుత్వ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్. తిరుపతి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు చేసిన అధికారులు, కోర్టు లైజనింగ్ సిబ్బంది కృషితో నిందితుడికి శిక్ష పడిందని మద్దూర్ ఎస్సై ఎం.డి. ఆసిఫ్ తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నేరస్థులపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మంథనిలో



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు ఐటి శాఖ మంత్రి ఆదేశాలతో పెద్దపెల్లి జిల్లాలోని జెడ్పిహెచ్ఎస్ బాలికల మంథనిలో స్పోర్ట్స్ నాలె డ్జ్ అండ్ వీల్స్ అనే కార్యక్రమంలో భాగంగా విశాల్ భాస్కెట్ బాల్ కోచ్ రహీం ఫుట్బాల్ కోచ్ తిరుపతి స్విమ్మింగ్ కోచ్ రాహుల్ ఫిజియో అభిషేక్ సీనియర్ వీ రు ప్లేయర్స్ కి వా ర్మాస్ మరియు కూలింగ్ వ్యాయామాలు పైన మరియు ప్లేయర్స్ కి గాయాలు కాకుండా విధంగా వ్యాయామం చేయుట వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్ సురేష్ జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి పెద్దపల్లి శ్రీనివాస్ పిడి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి మరియు పిడి పిఏటిలు పాల్గొన్నారు

# 5.రూ.లకే భోజనం.రైతన్నల ఆకలి తీర్చడమే మా లక్ష్యం ఏఎమ్‌సీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్

- స్వయంగా రైతులకు అన్నం వడ్డించి సలహాలు స్వీకరించిన చైర్మన్,వైస్ చైర్మన్
- త్వరలోనే రైతు బజార్ బీట్లలో ఉదయం పూట అల్పాహార (టిఫిన్) పథకం ప్రారంభం



ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,జూలై 13:శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ తరఫున హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో రైతులకు అందిస్తున్న ఐదు రూపాయల మధ్యాహ్న భోజన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. మార్కెట్ యార్డును సందర్శించిన ఏఎమ్‌సీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్,వైస్ చైర్మన్ పి. మల్లేశంతో కలిసి రైతులకు స్వయంగా భోజనాలు వడ్డించి,భోజన నాణ్యత పై వారి నుంచి సలహాలు,సూచనలు సేకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ,దేశ ప్రజల కడుపు నింపే రైతన్నల ఆకలి తీర్చడం తమ పాలకవర్గం అదృష్టంగా భావిస్తోందని,ఈ సేవా కార్యక్రమాన్ని ఇలాగే ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా,త్వరలోనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక మద్దతుతో రైతు బజార్ బీట్లలో రైతులకు ఉదయం పూట అల్పాహారం (టిఫిన్) అందించే సరికొత్త కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టబోతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్‌సీ డైరెక్టర్లు వట్టం నర్సిములు,విజయ్ కుమార్,మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకే రోజు 12 లక్షల 25 వేల విలువ గల 5 ఎల్ఓసిలను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు

- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు

ప్రజావాణి వేములవాడ టౌన్ 13 జులై 2026రాజన్న జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన మాసం ప్రశాంత్ అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి 4 లక్షలు, గాంధీనగర్ కు చెందిన కూరగాయల అనిత కు 3 లక్షలు, జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తుర్తి గ్రామానికి చెందిన బోయినీ అంజయ్య కు 2 లక్షల 50 వేలు, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన సింగారపు రాజశేఖర్ కు 2 లక్షలు, సిరిసిల్ల పట్టణానికి చెందిన నక్క జోయెల్ కు 75 వేలు రూపాయలు మొత్తం 12 లక్షల 25 వేల విలువ గల 5 గాూజ లను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

# నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



రాయికల్: జూలై 13( ప్రజావాణి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ మండలంలోని ఒడ్డెర కాలనీ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపే నులిపురుగులను నివారించడానికి ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని,పిల్లల్లో నులిపురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపాలను నివారించేందుకు ప్రతి 6 నెలలకు ఒకసారి ప్రభుత్వం ఉచితంగా మాత్రలను పంపిణీ చేస్తుందని తెలిపారు. నులిపురుగుల నివారణ కోసం విద్యార్థులు తప్పకుండా మాత్రలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోదాసు రాజేష్,పంచాయతీ కార్యదర్శి మమ్మద్ అమీర్, ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, నవ్యశ్రీ, అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత,ఆశ వర్కర్ సుమలత,కారోబార్ జలంధర్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొడుకును కాపాడేందుకు మరో నేరమా..?

- పలాస హిట్ అండ్ రన్ కేసులో మాజీ మంత్రి సీదిరిపై సంచలన ఆరోపణలు..!"
- "ఆరవ్ వర్మ స్థానంలో స్నేహితుడిని పోలీసులకు అప్పగించారన్న ఎమ్మెల్యే గౌతు శిరీష ఆరోపణలు..
- సీసీటీవీ ఫుటేజ్‌తో నిజాలు బయటపడతాయన్న వ్యాఖ్యలు...
- ఆరవ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు.





పలాస ప్రజావాణి ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా పలాసలో గొర్రెల కాపరి దుబ్బ దానయ్య మృతికి దారితీసిన హిట్ అండ్ రన్ కేసు రాజకీయంగా మరింత వేడెక్కింది. ఈ ఘటనలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ పాత్రపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తుండగా, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై పలు తీవ్రమైన ఆరోపణలు చేశారు. ప్రమాదానికి కారణమైన ఆరవ్ వర్మను చట్టపరమైన చర్యల నుంచి తప్పించేందుకు ప్రయత్నించారని, అతని స్థానంలో స్నేహితుడు సిద్ధార్థ్‌ను పోలీసుల ఎదుట నిలబెట్టే ప్రయత్నం జరిగిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఇది కేవలం ప్రమాద ఘటన మాత్రమే కాకుండా, చట్టాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నంగా కూడా చూడాల్సిన అంశమని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆరవ్ వర్మను ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించినట్లు సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాల ద్వారా ప్రాథమిక సమాచారం లభించిందని ఎమ్మెల్యే చెప్పారు. దర్యాప్తులో అన్ని ఆధారాలు బయటకు వస్తాయని, నిజాలు ప్రజల ముందుకు వస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ఆరవ్ వర్మపై కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారని, అందుబాటులో ఉన్న సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలు, ఇతర సాక్ష్యాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. నిజాలు వెలుగులోకి వస్తే బాధ్యులెవరైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని అన్నారు. ప్రతిపక్షాలపై తరచూ విమర్శలు చేసే మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, తన కుటుంబానికి సంబంధించిన విషయంలో మాత్రం చట్టాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు చట్టాన్ని గౌరవించాల్సిందే తప్ప, దానిని తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేయకూడదని ఆమె వ్యాఖ్యానించారు. దుబ్బ దానయ్య కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఈ కేసులో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, పలుకుబడులు పనిచేయవని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బాధ్యులెవరైనా కఠిన చర్యలు తప్పవని, పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కేసులో వాస్తవాలు దర్యాప్తు ద్వారా పూర్తిగ వెలుగులోకి రావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారని, చట్టం తన పని తాను చేసుకుంటుందని ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.

# నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

- జూలై 15న ఇందిరాపార్క్ మహాధర్నాను విజయవంతం చేయాలి:
- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 13:రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నప్పటికీ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ విమర్శించారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో భారీ సంఖ్యలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకోసం వార్షిక ఉద్యోగ నియామక క్యాలెండర్‌ను విడుదల చేసి, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, డీఎస్సీ తదితర నియామక ప్రక్రియలను వేగవంతం చేయాలని కోరారు. పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం ఆర్ వై వి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి, అర్హులైన ప్రతి నిరుద్యోగ యువకుడు, యువతికి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు .అదేవిధంగా, నిరుద్యోగ భృతి హామీని అమలు చేయడంతో పాటు ఉద్యోగ నియామకాలలో పారదర్శకత పాటించాలని, పోటీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం జూలై 15న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని కల్లెపల్లి అశోక్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి: ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్




నంగునూరు, జూలై 13:ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను అత్యంత కచ్చితత్వంతో పూర్తి చేయడంతో పాటు, ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో ఆయన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను పరిశీలించడంతో పాటు హెల్ప్‌డెస్క్‌ల పనితీరును తనిఖీ చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు), సిబ్బందితో సమావేశమై ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత కలిగిన యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఆ హక్కు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంటింటికి వచ్చే బీఎల్‌వోలకు ప్రజలు పూర్తిగా సహకరించాలని, ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో నింపి తిరిగి అందజేయాలని ఆయన కోరారు. గడువులోగా ఫారాలు సమర్పించకపోతే ఓటరు జాబితాలో పేరు నమోదు కాకపోవడం లేదా ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్ప్‌డెస్క్‌ల ద్వారా ఓటర్లకు నాణ్యమైన సేవలు అందించాలని, వారి సందేహాలను వెంటనే నివృత్తి చేస్తూ నమోదు ప్రక్రియను మరింత సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు, బీఎల్‌వోలు, రాజకీయ పార్టీల బీఎల్ఏలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నితీష్, జీపీవో దేవరాజు, ఎఫ్ఏ నరసింగరావు, బీఎల్‌వోలు రాజమల్లవ్వ, విమల, ఎస్. లక్ష్మి, ఎం. లక్ష్మి, సీఏలు డి. రేణుక, జహీర్, స్వప్న, సుజాత, లావణ్య, బిల్ కలెక్టర్ అశోక్ కుమార్, లవన్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల్లో పోలీసులపై విశ్వాసాన్ని పెంచాలి...

- పోలీసుల పనితీరుపై డీఐజీ జోయెల్ డేవిస్ సమీక్ష...
- పాల్గొన్న జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్.
- హాజరైన అదనపు ఎస్పీలు,డీఎస్పీలు, సీఐలు,ఎస్ హెచ్ ఓలు,ఎస్ఐలు.






యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 13యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖ పనితీరుపై డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీఐజీ) జోయెల్ డేవిస్ సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ , అదనపు ఎస్పీలు లక్ష్మీనారాయణ , వినోద్ కుమార్ , జిల్లాలోని డీఎస్పీలు , సీఐలు , ఎస్‌హెచ్‌వోలు , ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి , నమోదవుతున్న నేరాలు , నేర నియంత్రణ , దర్యాప్తు పురోగతి , ప్రజా భద్రతకు సంబంధించిన అంశాల పై డీఐజీ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన క్రింది అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో నేరాల తీరు , నేర నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష ,ప్రమాదాలకు గురయ్యే బ్లాక్‌స్పాట్ ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశం. జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ నిఘా వ్యవస్థను మరింత బలో పేతం చేయాలి. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భద్రతా ఏర్పాట్లు , నిఘా వ్యవస్థ పై ప్రత్యేక సమీక్ష. వీఐపీ పర్యటనలు , ముఖ్య కార్య క్రమాల బందోబస్తు నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశారు. భరోసా కేంద్రం పనితీరు , బాధితులకు అందుతున్న సేవల పై సమీక్షించారు. సైబర్ నేరాల నియంత్రణ , అవగాహన కార్యక్రమాలు , వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. భద్రతా లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ఆదేశం. ప్రధాన రహదారుల పై అత్యాధునిక ఏఐ ఆధారిత కెమెరాల ఏర్పాటు , ట్రాఫిక్ నిర్వహణ , నేరాల గుర్తింపు , వాహనాల పర్య వేక్షణను మరింత సమర్థ వంతంగా అమలు చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ స్మార్ట్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పెండింగ్ కేసుల త్వరిత గతిన దర్యాప్తు పూర్తి చేసి , శిక్షల శాతం పెంచే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజల్లో పోలీసుల పై విశ్వాసాన్ని పెంపొందించేలా పని చేయాలని సూచించారు. జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు మరింత సమర్థ వంతమైన , పారదర్శక మైన , ప్రజా అనుకూల పోలీసింగ్ సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని డీఐజీ జోయెల్ డేవిస్ సూచించారు. ఈ సమావేశంలో డీఐజీ ఇచ్చిన ఆదేశాలను జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ పర్యవేక్షణలో సమర్థవంతంగా అమలు చేస్తామని అధికారులు తెలిపారు.

# 10వ వార్డులో ‘సర్’ ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

- ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసిన కౌన్సిలర్ సిరిగిరి సంగీత-శ్రీకాంత్
- కౌంటర్ లను పరిశీలించిన తహశీల్దార్ జయంత్ కుమార్, ఆర్.ఐ.లు శ్రీనివాస్, శ్రీధర్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 13 జులై 2026**ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ(ఎస్.ఐ.ఆర్) ప్రక్రియలో భాగంగా సోమవారం వేములవాడ పట్టణంలోని 10వ వార్డు ఓల్డ్ అర్బన్ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద స్థానిక కౌన్సిలర్ సిరిగిరి సంగీత- శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సర్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వార్డులోని ఓటర్లు ప్రత్యేక కేంద్రం వద్దకు వచ్చి దరఖాస్తు ఫారంలను నింపి బి.ఎల్.వోలకు అందించేలా ఏర్పాట్లు చేశారు. దీంతో వార్డులోని ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అక్కడికక్కడే దరఖాస్తులు నింపి బీఎల్ఓ లకు అందజేశారు. విషయం తెలుసుకున్న స్థానిక తహశీల్దార్ జయంత్ కుమార్ ప్రత్యేక కౌంటర్ వద్దకు వచ్చి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి బి.ఎల్.ఓ తో పాటు ఓటర్లకు సర్ ప్రక్రియకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని కోరారు. ఈ క్రమంలో సర్ ప్రక్రియ సాఫీగా సాగేలా, దరఖాస్తు ఫారంలు నింపడంలో వార్డ్ లోని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసిన కౌన్సిలర్ కు తహసీల్దార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు ఈ కౌంటర్ల ఏర్పాటుకు ముందు సర్ ఫారంలను ఎలా నింపాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు ఈ కౌంటర్ల ఏర్పాటుతో ప్రక్రియ చాలా సులభంగా మారిందని కౌన్సిలర్ చేసిన ఏర్పాట్ల పట్ల వార్డ్ ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీనివాస్, శ్రీధర్, బి.ఎల్.ఓలు మీనాక్షి, హసీనా, ఆర్పీ రఫియా, వార్డ్ ఆఫీసర్ రహీంతో పాటు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# కాలనివాసులను కాపాడండి సారూ

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన క్రాంతికుమార్
- అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులు వల్ల ఇబ్బందులు.
- ఇరిగేషన్ కాలువను మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులు







**సిరిసిల్ల, ప్రజావాణి** సిరిసిల్ల--కామారెడ్డి హైవే రోడ్డులోని బాబానగర్ కాలనీలో, జ్యోతిరావు పూలే పాఠశాల ప్రైవేట్ భవనానికి సంబంధించిన డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారింది. డ్రైనేజీ నీరు వెళ్లాల్సిన కాలువ అసంపూర్తిగా ఉండటంతో, తాత్కాలికంగా ఇరిగేషన్ కాలువ ద్వారా నీటిని మళ్లిస్తున్నారు. అయితే, ఆ ఇరిగేషన్ కాలువను ఓ రైతు మూసివేయడంతో డ్రైనేజీ నీరు కాలనీలోనే నిలిచిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో జనసంచారం ఎక్కువగా ఉండే బాబానగర్ కాలనీలో దుర్వాసన వ్యాపించడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా తదితర అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై కూడా దీని ప్రభావం పడే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ఈ సమస్యపై సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బాబానగర్‌కు చెందిన అసారి క్రాంతికుమార్ జిల్లా అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, ఇరిగేషన్ కాలువ ద్వారా డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కాలనీవాసులు వ్యాధుల బారిన పడకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

# మన” ప్రజావాణి” వార్త కథనానికి స్పందన

- ఆన్లైన్ లో ఐఎఫ్సి కోడ్ పై మార్పుపై విస్తృత చర్చ
- దరఖాస్తులో దొర్లిన తప్పులు సరిదిద్దుతాం
- ప్రిన్సిపాల్ వివరణ
- గడువు ముగిసిన తర్వాత విద్యార్థులకు సమాచారం అందిస్తున్న యాజమాన్యాలు...?


జనరల్ న్యూస్
కార్పొరేట్ “విద్యా” దేవుడు ఎరుగు..!

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు కళాశాల లో స్కాలర్షిప్ ఐఎఫ్సి కోడ్ మార్పుతో పాటు గత 2023 నుండి 2025 వరకు విద్యను అభ్యసించిన ఓ విద్యార్థిని కి ఎటువంటి సమాచారం లేకుండా యాజమాన్యం సిబ్బంది వ్యవహరించిన వ్యవహారంపై మన ప్రజావాణి తెలుగు దినపత్రిక సోమవారం సమగ్ర వివరాలతో వార్తా కథనం అందించిన సంగతి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు పాఠకులకు అధికారులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆన్లైన్ లో జరిగిన పొరపాటుకు స్పందించిన ఆ కళాశాల యాజమాన్యం స్పందించి దిద్దుబాటు చర్యలకు దిగినట్లు తెలిసింది. ఈ విషయంపై కాలేజీ ప్రిన్సిపాల్ ను మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి వివరణ కోరగా దృష్టికి వచ్చినట్లు ఆన్లైన్లో పొరపాటు జరిగినట్లు రెండు రోజుల్లో సరిచేసి నగదును విద్యార్థినీ ఖాతాలో జమ చేసేటట్లు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంటర్నెట్ సెంటర్లో పొరపాటు జరిగిందని భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాగా మన ప్రజావాణి ప్రత్యేక కథనానికి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. గత రెండు మూడు సంవత్సరాలుగా బీసీ ఎస్సీ ఎస్టీ స్కాలర్షిప్లు సక్రమంగా అందటం లేదని కొందరు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కార్పొరేట్ విద్య అందిస్తామంటూ అడ్మిషన్లను పూర్తిచేసే కొన్ని ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థినీ విద్యార్థులకు అందే స్కాలర్షిప్లపై పెద్దగా పట్టించుకోవటం లేదని కొన్ని యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గడువు ముగిసిన తర్వాత కొన్ని కాలేజీలు జిల్లా కార్యాలయంలోని ఆయా శాఖల కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తులు చేసినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి స్పందించి విద్యార్థుల ఉపకార వేతనాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం:
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 13:** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలంలోని హనుమంతునిపేట, మారేడుగొండ, మూలసాల, గుర్రంపల్లి గ్రామాల్లో జిల్లా ఖనిజ నిధి డి ఎం ఎఫ్ టి ద్వారా రూ.1.18 కోట్ల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరమ్మతు పనులు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం మొత్తం రూ.5.70 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని చెప్పారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం కూడా అందిస్తున్నామని, ప్రభుత్వ లక్ష్యం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమేనని అన్నారు. ఇటీవల ఎస్ఎస్సీ ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం అభినందనీయమని, జిల్లాలో పెద్దపల్లి మండలం అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విద్యాశాఖ అధికారులు అంకితభావంతో పనిచేయడం వల్లే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని వారిని అభినందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, హనుమంతునిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 200కు చేరడం ఇందుకు నిదర్శనమని అన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు మేడగొని శ్రీనివాస్, గుర్రం దేవేంద్ర నాగరాజు, సంపత్, కనపర్తి సంపత్‌రావు, కాంగ్రెస్ నాయకులు కటుకూరి సుధాకర్ రెడ్డి, మాదిరెడ్డి నరసింహారెడ్డి, బండారి రామ్మూర్తి, మండల సత్యనారాయణ రెడ్డి, ఆర్కుటి సంతోష్, ఆడెపు వెంకటేశం, గన్నమనేని తిరుపతిరావు, యనగందుల ప్రదీప్, ముత్యాల నరేష్, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, రాజేశం, జూపాక శ్వేతతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెర్కిట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం

- విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ
- వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులకు చెక్.. విద్యార్థులకు ఆరోగ్య సూచనలు



**ఆర్మూర్ టౌన్, జూలై 13(మన సమగ్ర ప్రజావాణి):**జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి వేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, నులిపురుగుల నివారణ కు ఆల్బెండజోల్ మాత్రలు సమర్థవంతంగా పనిచేస్తాయని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం చేసే ముందు చేతులు, కాళ్లు శుభ్రంగా కడుక్కోవాలని, ముఖ్యంగా వర్షాకాలంలో ఈగలు వంటి కీటకాల ద్వారా అనేక వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మద్దికుంట శ్రీనివాస్ మాట్లాడుతూ, నులిపురుగుల నివారణ ద్వారా రక్తహీనతతో పాటు పలు రకాల వ్యాధులను నివారించవచ్చని విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి పరిశుభ్రత ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్ అరుణ, సైన్స్ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనం అందరు జర్నలిస్టులకు చెందాలి..

- అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులకు సమాన అవకాశాలు కల్పించాలని ఆర్డీవో, ఎంపీడీవోలకు టీయూడబ్ల్యూజే హెచ్-143 వినతి..



**ప్రజావాణి వేములవాడ టౌన్ 13 జులై 2026:**వేములవాడ పట్టణంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో, ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనం ఏ ఒక్క సంఘానికి పరిమితం కాకుండా వేములవాడ ప్రాంతంలోని జర్నలిస్టులందరి ప్రయోజనార్థం ఏర్పాటు చేయబడిందని, అందువల్ల అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులకు సమాన అవకాశాలు కల్పిస్తూ భవనాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే హెచ్-143 వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలి ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కుమారి, ఎంపీడీవో బింగి కీర్తన లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ ఆస్తిగా ఉన్న ప్రెస్ క్లబ్ భవనం వేములవాడ ప్రాంతంలోని జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణ కోసం నిర్మించబడిందని తెలిపారు. కాబట్టి ఏ ఒక్క సంఘానికో లేదా కొంతమంది వ్యక్తులకో పరిమితం చేయకుండా, అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు సమాన హక్కులతో భవనాన్ని వినియోగించుకునే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని కోరారు. అనంతరం వినతిపత్రాన్ని స్వీకరించిన ఆర్డీవో కుమారి, ఎంపీడీవో కీర్తనలు ఈ అంశంపై సమగ్ర విచారణ నిర్వహించి, ప్రభుత్వ నిబంధనలు, రికార్డులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# సంగారెడ్డి నియోజకవర్గ SIR మరియు BLA సమావేశంలో డా. జి. వెన్నెలకు ఘన సన్మానం



**సంగారెడ్డి ప్రతినిధి ప్రజావాణి జూలై 13:**సంగారెడ్డి నియోజకవర్గంలో నిర్వహించిన SIR మరియు BLA సమావేశానికి విచ్చేసిన తెలంగాణ కళా సాంస్కృతిక మండలి చైర్‌పర్సన్, ప్రముఖ ప్రజా గాయకుడు కీర్తిశేషులు శ్రీ గద్దర్ అన్న గారి కుమార్తె డా. జి. వెన్నెల గారిని ఎస్సీ సెల్ జిల్లా, టౌన్ మరియు మండల కమిటీల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా స్వాగతించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. జి. వెన్నెల గారి సామాజిక, సాంస్కృతిక సేవలను కొనియాడుతూ ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. సమాజ అభ్యున్నతి, కళా సాంస్కృతిక రంగాల అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని నాయకులు పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు SIR మరియు BLA కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించి, ప్రజల భాగస్వామ్యంతో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం గంగేరి శ్రీహరిదసంగారెడ్డి జిల్లా SC సెల్ కమిటీ చైర్మన్ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది

# కాలుష్య కోరల్లో గుగ్గిళ్ల--పోతారం గ్రామాలు

- ఇథనాల్ పరిశ్రమను మూసివేసి గ్రామాన్ని రక్షించాలి--
- బెజ్జంకి తహసీల్దార్‌కు గ్రామస్థుల వినతి



**బెజ్జంకి,జూలై 13 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామ పరిధిలో ఉన్న ఇథనాల్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్యం, భరించలేని దుర్వాసనతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం అఖిలపక్షం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించి, అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, గుగ్గిళ్ల--పోతారం గ్రామాల మధ్య ఉన్న ఇథనాల్ పరిశ్రమలను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ నిర్మాణ దశలోనే రాస్తారోకోలు, నిరసనలు చేపట్టామని, కోర్టు స్టే ద్వారా కొంతకాలం నిర్మాణాన్ని నిలిపివేయగలిగామని గుర్తు చేశారు. ప్రస్తుతం పరిశ్రమ నుంచి వెలువడుతున్న దుర్వాసన, కాలుష్య వ్యర్థాల ప్రభావంతో ప్రజల ఆరోగ్యం, పర్యావరణం తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పరిశ్రమ వల్ల ఏర్పడుతున్న కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పరిశ్రమను మూసివేసి గుగ్గిళ్ల, పోతారం గ్రామాలను కాలుష్య కోరల నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రి దామోదర రాజానర్సింహా గారి ఆశిస్సులు తీసుకన్న సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ SC డిపార్ట్మెంట్ చైర్మన్ తప్పెట శంకర్



**ప్రజావాణి, జులై 13:** ఇటీవల కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా SC డిపార్ట్మెంట్ చైర్మన్ గానియమితులైన తప్పెట శంకర్ ఈరోజు సచివాలయం లో కాంగ్రెస్ పార్టీ SC డిపార్ట్మెంట్ స్టేట్ చైర్మన్ మరియు మానకొండూరు శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి (NRI ) గారితో కలిసి రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర రాజానర్సింహ గారిని కల్సి ఆశీర్వాదం తీసుకోకవడం జరిగింది. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ మరియు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రిగారు సూచించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో TPCC SC డిపార్ట్మెంట్ స్టేట్ వైస్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ మరియు జిల్లా వైస్ చైర్మన్ లు కోత్తూరి నరహరి, బండమీది తిరుపతి INTUC జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ లు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని శివాలయంలో ప్రత్యేక ప్రార్ధనలు

- గౌడిచెర్ల గ్రామ సర్పంచ్ జ్యోతి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో అభిషేక కార్యక్రమం





**గౌడిచెర్ల, జూలై 13:** మండల వ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుతూ గౌడిచెర్ల గ్రామంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జ్యోతి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ శివాలయంలోని పరమేశ్వరుని విగ్రహానికి నీటితో అభిషేకం నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, రైతాంగం పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో సకాలంలో వర్షాలు కురవడం అత్యంత అవసరమని అన్నారు. గ్రామంలోని రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని, చెరువులు, కుంటలు నిండి పంటలు సమృద్ధిగా పండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం గ్రామస్తులు శివునికి హారతులు సమర్పించి వర్షాలు కురవాలని సామూహికంగా ప్రార్థనలు చేశారు. గ్రామంలో మంచి వర్షాలు కురిసి రైతులకు మేలు జరగాలని, తాగునీటి సమస్యలు తొలగిపోవాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది

## ఎల్కతుర్తి లో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి.



**ఎల్కతుర్తి,ప్రజావాణి న్యూస్:-**మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డుప్రమాదంలో బట్టల వ్యాపారి మృతి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామానికి చెందిన పోగుల ప్రసాద్ హనుమకొండలో బట్టలు ఖరీదు చేసుకొని తన టీవీఎస్ వాహనంపై తిరిగి ఇంటికి వెళుతుండగా టీజి 03 సి 0531 గల వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో మృతి చెందినట్లు స్థానికులు మరియు పోలీసులు తెలిపారు.కారు నడుపుతున్న వ్యక్తి మల్లారం గ్రామానికి చెందిన వారిని గుర్తించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్సై నరసింహారావు తెలిపారు.

## కొడారి రమేష్‌పై వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యంవాస్తవాలు వెల్లడించిన కుటుంబ సభ్యులు గ్రామస్థులు

- తల్లిదండ్రులునటిస్తూ కావాలనే వారి చేత భిక్షాటన చేస్తున్నట్లు ఫోటోలు తీయించారు



**జమ్మికుంట జూలై 13 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లాఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామంలోఇటీవల కొడారి ఐలు కొమురయ్య-ఓదెమ్మల కుమారుడు రమేష్‌పై మీడియాలో మరియు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా వాస్తవ దూరం అసత్యమని రమేష్ తరపున కుటుంబ సభ్యులు తీవ్రంగా ఖండించారు తన పరువు ప్రతిష్ఠలను భంగపరిచేందుకు కొందరు గిట్టని వ్యక్తులు చేస్తున్న కుట్రలో భాగమే ఈ దుష్ప్రచారమని వారు స్పష్టం చేశారు. ఈ వివాదానికి సంబంధించిన అసలు నిజాలు భూమి వివరాలను పత్రాలతో సహా బహిర్గతం చేశారు.కొడుకు ఆస్తి కోసం తల్లిదండ్రులను వేధిస్తున్నాడనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. మొత్తం 4 ఎకరాల 20 గుంటల భూమి ఇప్పటికీ పూర్తిగా తండ్రి ఐలు కొమురయ్య పేరుపైనే రిజిస్టర్ అయి ఉంది. కుమారుడైన రమేష్ పేరిట ఒక్క గుంట భూమి కూడా లేదు. అలాంటప్పుడు ఆస్తి కోసం తండ్రిని ఇబ్బంది పెడుతున్నాడనడం కేవలం బురదజల్లే ప్రయత్నం మాత్రమేనని రమేష్‌పై వ్యక్తిగత కక్షలు, ద్వేషం ఉన్న కొందరు స్థానిక వ్యక్తులు ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకున్నారు. కొమురయ్యకు లేనిపోని మాటలు చెప్పి సపోర్ట్ చేస్తున్నట్టు నటిస్తూ, కావాలనే వారి చేత భిక్షాటన చేస్తున్నట్లు ఫోటోలు తీయించారు. ఆ ఫోటోలను మీడియాకు చేరవేసి ఒక పద్ధతి ప్రకారం అసత్య ప్రచారాలు చేయిస్తూన్నారని రమేష్ తెలిపారు

## భూపతిపూర్ పాఠశాలలో బాలసభ.. సమస్యలపై చర్చ



**భూపతిపూర్, జూలై 13(ప్రజావాణి):** రాయికల్ మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో సోమవారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల సమస్యలు,ఇంటి వద్ద పరిశు భ్రత,పచ్చదనం అంశాలపై చర్చించారు. ఇటీవల స్కూల్‌లో చేరిన విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. విద్యార్థి కౌన్సిల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాలలో కోతులు, పాములు, తేళ్ల బెడదపై కూడా సమావేశంలో చర్చించారు. పిల్లల భద్రతకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యు. వి. రమణి, సర్పంచ్ గుర్రం భావన మహేందర్, ఉపసర్పంచ్ మూగల సంజీవ చారి, పంచాయతీ కార్యదర్శి ఆదిత్య రాజ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు స్టేట్ మెంట్లో బయట పడ్డ బండారం..?

- మహిళా సంఘాల పొదుపు డబ్బులు పక్కదారి..?
- వివో జమున, భర్తపై గ్రామస్తుల ఆరోపణలు.
- గ్రూప్ ఫారాలకు నింపాలంటే రూ.200 ఇవ్వాల్సిందే..?
- గతంలో చిట్టీలు, చక్రవడ్డీ పేరుతో గోల్మాల్..
- సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చెసిన గ్రామస్తులు
- విధుల నుండి తొలగించి ఎస్సి మహిళా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి



**రాజన్న సిరిసిల్ల,ప్రజావాణి** ముస్తాబాద్ మండలంలోని తూర్కపల్లి గ్రామంలో మహిళా సంఘాల పొదుపు నిధుల నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ తూర్కపల్లి గ్రామ వివో జమున, ఆమె భర్త నగునూరి దుర్గాప్రసాద్‌పై గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. మహిళలు కష్టపడి పొదుపు చేసిన డబ్బులను బ్యాంకులో జమ చేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, వాటిని వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని ఆరోపిస్తున్నారు. గతంలో కూడా చిట్టీల పేరుతో, చక్రవడ్డీ పేరుతో మహిళల నుంచి డబ్బులు వసూలు చేసి గోల్మాల్ చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అంతేకాకుండా, మహిళా సంఘాల గ్రూపుల ఫారాలు నింపాలంటే ఒక్కో గ్రూపు నుంచి రూ.200 చొప్పున తప్పనిసరిగా వసూలు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు 20కిపైగా గ్రూపుల నుంచి ఈ విధంగా అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు మహిళలు పేర్కొంటున్నారు. గతంలో చక్రవడ్డి పేరుతో అధిక దోపిడీకి పాల్పడినట్లు గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై బాధితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేసి సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. మహిళల పొదుపు నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వివో జమునను విధుల నుంచి తొలగించి ఆ స్థానంలో ఎస్సీ వర్గానికి చెందిన అర్హత కలిగిన మహిళకు అవకాశం కల్పించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై వివో జమున, ఆమె భర్త నగునూరి దుర్గాప్రసాద్ పై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ప్రజలు గ్రామ జనాభా అధికంగా ఉన్నందున తమ గ్రామానికి రెండవ రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి వసంత రాణి తాను ఇంటర్ చేశానని, ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఆయా పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోగా మెరిట్ లిస్ట్ లో పేరు ఉన్నా కూడా పోస్ట్ రాలేదని, ఆయా పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం గొల్లగూడెంకు చెందిన జి. సురేష్ తన కుమారుడు గుండ్ల సాత్విక్ కు వైరా బీసీ మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బీసీ సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన డి.ఉపేంద్ర తనకు బ్లాక్ ఫంగస్ వచ్చి కంటిచూపు పోయిందని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీపీఎం, సదరంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధిర రైల్వే స్టేషన్ లో త్రాగునీరు కరువు...?

- గత మూడు నెలలుగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- డివిజనల్ స్థాయి అధికారులు స్పందించాలంటున్న ప్రయాణికులు






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** మధిర రైల్వే స్టేషన్ నందు త్రాగునీరు గత మూడు నెలలుగా లేకపోవడంతో రైల్ ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కనీసం వాష్ రూమ్ కి వెళ్ళేందుకు కూడా నీళ్లు లేకపోవడంతో అనేక మంది ప్రయాణికులు మీడియా ను సంప్రదించారు. అక్కడున్న రైల్వే స్టేషన్ మాస్టర్ కు ఎన్నిసార్లు తెలియజేసినా కూడా కనీసం స్పందన లేదని, ఉన్నత అధికారులు పట్టించుకోకపోతే నేనేం చేసేదని నిర్లక్ష్యమైన సమాధానాన్ని చెబుతున్నట్లు ప్రయాణికులు తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వేకి సంబంధించి ఇటువంటి దుస్థితి రావడం పైన ప్రయాణికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. జోనల్ స్థాయి అధికారులు స్పందించి మధిర రైల్వే స్టేషన్ లో త్రాగునీటిని అలానే మిగతా కార్యక్రమాలకు ఉపయోగించే నీటిని అందించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. కనీసం నియోజకవర్గ కేంద్రంలో పేద మధ్యతరగతి మహిళా వర్గాలకు ఉద్యోగ వర్గాలకు మంచినీళ్ల కరువుతో అల్లాడుతున్నట్లు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వేల అభివృద్ధికి వేలాది కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలో ఉన్న స్టేషన్లో నీళ్ల కరువుపై ప్రయాణికులు స్థానికులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డివిజనల్ జోనల్ స్థాయి అధికారులు స్పందించి మధిర రైల్వే ప్రయాణికుల నీటి కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి అందె సుభాష్ కు లేదు..!

- అందె సుభాష్ చిల్లర మాటలు మానుకోవాలి
- కేటీఆర్ తోట ఆగయ్య మెప్పుకోసమే అందె సుభాష్ మాట్లాడుతున్నాడు
- వీర్నపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్



**వీర్నపల్లి జూలై 13 ప్రజావాణి:**మనుష్యులకు గౌరవము అనేది ఇచ్చి పుచ్చుకుంటే వచ్చేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి సర్పంచు అందె సుభాష్ కు లేదని చిల్లర మాటలు మానుకోక పోతే తగిన గుణపాఠం చెబుతామణి కాంగ్రెస్ పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ అన్నారు,వీర్నపల్లి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులెవ్వరు బాధపడడం లేదని కేవలం అధికారంలో లేమని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీ వాళ్లే మతిభ్రమించి మాట్లాడుతున్నా రన్నాని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన సర్పంచ్ సుభాష్ మాట్లాడిన తీరు చూస్తే బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో లేని బాదే ఎక్కువ ఉందన్నారు, గతంలో బిఆర్ఎస్ పరిపాలన ప్రస్తుత కాంగ్రెస్ పరిపాలన తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు,లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వ హ్యాంలో 25 వేల చొప్పున నాలుగు దపాలు రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు రైతు భరోసా కింద బిఆర్ఎస్ 5000 రూపాయలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరువేల రూపాయలు ఇస్తుందన్నారు,అకాల వర్షం వడగళ్ల వానల వల్ల పంటలు నష్టపోతే ఐదు నుంచి పదివేల రూపాయల వరకు నష్టపరిహారం రైతులకు ఇచ్చామన్నారు,వరి ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు మహిళలకు మీరేం చేశారు మేమేం చేశామో తెలుసునాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ పావుల వడ్డీ రుణాలు మహిళలకు మొత్తం ఇప్పటివరకు చెల్లించడం జరిగిందన్నారు, బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన బతుకమ్మ చీరలు ఎట్లున్నాయి మేమిచ్చిన బతుకమ్మ చీరలు ఎట్లున్నాయో మహిళలే చెబుతారని మాట్లాడే ముందు మేము ఏం చేస్తున్నాం మీరేం చేస్తున్నారో ఆలోచించి మాట్లాడాలని ప్రజల గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రొద్దున విద్యార్థులకు అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ రాత్రి డిన్నర్ ఇస్తుందని విద్యార్థులకు మీరిచ్చింది బాగుందా మేము ఇచ్చింది బాగుందా అనేది విద్యార్థులే చెప్తారన్నారు, కాంగ్రెస్ సర్కార్ విద్యతో పాటు నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చి ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ దే నని అన్నారు, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి తో పాటు ఆరోగ్యశ్రీని పదివేల రూపాయలకు పెంచి ఇస్తున్నామని అదేవిధంగా మెరుగైన వైద్యం కోసం సి ఎం రిలీఫ్ ఫండ్ తో పాటు అవసరమైన వారికి ఎల్ ఓ సి లు ఇప్పిస్తూ విద్య వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు ,నీటి పాదుల శాఖ నిపుణుల ఆదేశాలను ఖాతరు చేస్తామన్నారు, బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు ఆ పార్టీకి రాష్ట్రంలో పుట్టగతులు లేవనివారు మండిపడ్డారు కార్యక్రమంలో పెడతానపెల్లి చంద్రమౌళి,గుమ్మడి రాజేశం తదితరులు ఉన్నారు,

## వీర్నపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ కు సన్మానం



**వీర్నపల్లి జూలై 13 ప్రజావాణి:**వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ ను సోమవారం రోజు ఎల్లారెడ్డి పేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిది రాజేందర్,సద్ది లక్ష్మారెడ్డి,దొమ్మేటి నర్సిన్న, గౌస్ బాయి సీనియర్ నాయకులు కార్యకర్తల సమక్షంలో శాలువాతో సన్మానం చేయడం జరిగింది

# పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అటెన్షన్ డైవర్షన్ దొంగతనం కేసు ఛేదన

- కర్ణాటకకు చెందిన నిందితుడి అరెస్టు -- బంగారు ఆభరణాలు స్వాధీనం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 13:** పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన అటెన్షన్ డైవర్షన్ (మాటల్లో పెట్టి దృష్టి మళ్లించి దొంగతనం) కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ విషయాన్ని ఎస్ఐ నరేష్ తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, కర్ణాటక రాష్ట్రానికి చెందిన నిందితుడు బాధితురాలిని జ్యోతిష్యం, పూజల పేరుతో నమ్మించాడు. ఆమెకు మంగళ్య దోషం ఉందని, ప్రత్యేక పూజలు చేస్తే దోష నివారణ జరుగుతుందని చెప్పి మాటల్లో పెట్టి దృష్టి మళ్లించాడు. అనంతరం బాధితురాలి వద్ద ఉన్న రెండు తులాల బంగారు పుస్తెల త్రాడు, రెండు గ్రాముల బంగారు కమ్మలను అపహరించాడు.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్, విశ్వసనీయ సమాచారం ఆధారంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి దొంగిలించిన బంగారు ఆభరణాలు, ఘటనలో ఉపయోగించిన సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించి మరిన్ని అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.నిందితుడి వివరాలు:లతీష్ ఎం.ఆర్.తండ్రి: రంగన్న వయస్సు: 24 సంవత్సరాలు స్వగ్రామం: మగ్గకవాల్, శ్రీరాంపురం గ్రామం, అరకలగూడ తాలూకా, హాసన్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం.ఈ సందర్భంగా ప్రజలను పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు జ్యోతిష్యం, పూజలు లేదా ఇతర కారణాలు చెప్పి మాటల్లో పెట్టి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# సఫాయి కార్మికులను పర్మినెంట్ చేయాలి



**జగిత్యాల, జూలై 13(ప్రజావాణి):**రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సఫాయి కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు.ఏళ్ల తరబడి తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషిస్తున్న సఫాయి కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొల్లె చిన్నయ్య కోరారు.ఈ అంశంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు

# రాష్ట్ర ఆర్&బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటన ఏర్పాట్ల పరిశీలన..

- పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ ఛైర్మన్ (సర్)డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూలై 13:**ఈ గురువారం(16వ తేదీన)రాష్ట్ర ఆర్‌డబీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిగి నియోజకవర్గంలో హామ్ పథకం ద్వారా చేపట్టనున్న ఆర్‌డబీ రోడ్ల అభివృద్ధి పనులకు రూ.184 కోట్ల 15 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేయనున్నారు.ఈ సందర్భంగా పరిగి పట్టణంలోని సుల్తాన్‌పూర్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించనున్నారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ ఛైర్మన్ డా.టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు.మంత్రి పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హెలిప్యాడ్,శిలాఫలకం ఏర్పాటు చేసిన ప్రదేశాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబీ ఏఈ, ఆర్‌డబీ డీఈ తదితర అధికారులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలి

- పిఎసిఎస్ మాజీ వైస్ ఛైర్మన్ పొగరు చెన్నారెడ్డి.
- వరంగల్ కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి కి వినతి పత్రం





**చెన్నారావుపేట జూలై 13 ప్రజావాణి** కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో స్థానిక కోటా ప్రకారం చెన్నారావుపేట మండల నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు దక్కేలా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చెన్నారావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని స్కిల్ సెంటర్ తక్షణమే మంజూరు చేయాలని చెన్నారావుపేట పిఎసిఎస్ మాజీ వైస్ ఛైర్మన్ తోగరు చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి కి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ.. మండలంలో వందలాది మంది ఉన్నత చదువులు చదివిన గ్రామీణ యువతి యువకులు ఉన్నప్పటికీ సాంకేతిక నైపుణ్యాలు లేక పక్కనే ఉన్న టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా స్థానిక యువతను తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపి చెన్నారావుపేటలో తక్షణమే స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశ్రమల్లో స్థానికులకు 70% నుండి 80% వరకు ఉద్యోగ కోట కల్పించాలన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కూడా వినతి పత్రం ఇచ్చి మద్దతు కోరామని యువత హక్కుల కోసం ప్రజాస్వామ్యయుతంగా పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.

# ఎదురెదురుగా ఢీకొన్న బైకులు: ఒకరి మృతి, ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు







**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జులై 13(ప్రజావాణి):**మండలంలోని మారేడుపల్లి గ్రామ శివారులో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రామగుండం-బసంత్ నగర్ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.స్థానికుల, పోలీసుల కథనం ప్రకారం... మారేడుపల్లి గ్రామానికి చెందిన దర్శనాల మల్లయ్య తన భార్యను వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్ద దించి, ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి వస్తున్నారు. అదే సమయంలో పొట్యాల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు మరో బైక్‌పై ఎదురుగా వస్తున్నారు. మారేడుపల్లి గ్రామ శివారులోకి రాగానే రెండు బైకులు బలంగా ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో దర్శనాల మల్లయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే పరిస్థితి విషమించి మృతి చెందారు. మరోవైపు, తీవ్రంగా గాయపడిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, వాహనాలను పరిశీలించి, ప్రమాదం జరగడానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రైవేట్ పాఠశాలల అక్రమాలపై విచారణకు డిమాండ్



**రాయికల్ ;జూలై 13(ప్రజావాణి):**జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలు జరుగుతున్నాయని, వాటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి రాయికల్ మండల విద్యా వనరుల కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.జిల్లా నుండి వరుసగా ఫిర్యాదులు అందుతున్నాయని,ఇది విద్యార్థుల భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

వినతిపత్రంలో ప్రధాన అంశాలు:

1. కనీస సౌకర్యాలు లేవు - గాలి, వెలుతురు, విస్తీర్ణం లేని తరగతి గదులు
2. వివక్షతతో ఫీజులు - ఒకే తరగతికి ఆర్థిక/సామాజిక స్థితిని బట్టి వేర్వేరు ఫీజులు
3. బలవంతపు కొనుగోళ్లు - యూనిఫాం, పుస్తకాలు, టై, బెల్టు అధిక ధరలకు
4. అనర్హత ఉపాధ్యాయులు - తగిన అర్హతలు లేని వారితో, తక్కువ జీతాలతో బోధన
5. వ్యాపార ఆఫర్లు - “1o1”, “3వ వారికి ఫ్రీ” పేరుతో విద్యను వ్యాపారం
6. మధ్యలో వసూళ్లు - టూర్లు, ప్రత్యేక కార్యక్రమాల పేరుతో అదనపు ఫీజులు
7. నిబంధనల ఉల్లంఘన - పాఠశాలల్లోనే పుస్తకాలు, విద్యా సామాగ్రి విక్రయం

విద్య సేవగా ఉండాలే తప్ప వ్యాపారంగా మారడం ఆందోళనకరమని, జిల్లా స్థాయి ప్రత్యేక కమిటీతో విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన స్కూళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గుడిసె కురుస్తోంది.. బతుకు ఛిద్రమవుతోంది: 17 ఏళ్ల సురేష్ ఆవేదన







**చెన్నారావుపేట జూలై 13 ప్రజావాణి** పక్షవాతం, మతిస్థిమితం లేని తండ్రిని సాకలేక, కనీసం కూలి పనీ దొరకక మండల కేంద్రంలోని జల్లి గ్రామానికి చెందిన కాట సురేష్ (17) అనే బాలుడు కన్నీటి బతుకు ఈడుస్తున్నాడు. రెండేళ్ల క్రితం నానమ్మ చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో పడిన ఈ బాలుడు, వర్షం వస్తే కురిసే గుడిసెలో తండ్రిని పడుకోబెట్టి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నాడు. పదో తరగతితోనే చదువు ఆగిపోయిన సురేష్‌కు పని ఇద్దామంటే బాలకార్మికుడంటున్నారని, తండ్రికి ఆన్‌లైన్ సాంకేతిక ఇబ్బందుల వల్ల వికలాంగ పింఛన్ కూడా రావడం లేదని కన్నీరుమున్నీరవుతున్నాడు. ఓట్ల కోసం వచ్చి వెళ్లే నాయకులు తన బాధను పట్టించుకోవడం లేదని, స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి తండ్రికి పింఛన్ ఇప్పించి, ఇల్లు కట్టించి, తన చదువుకు అండగా నిలవాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# నులి పురుగులను తరిమిద్దాం



**నసురుల్లాబాద్ జులై 13 (ప్రజావాణి)** నసురుల్లాబాద్ మండల కేంద్రంలో సోమవారం రోజున వైద్య విభాగ: నులి పురుగుల నిర్మలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని డాక్టర్ సౌజన్య అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రైమరీ ప్రథమిక పాఠశాలలో విద్యార్థుల కు మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య. ఏఎన్ఎం, ఉప సర్పంచ్ చౌదరి, ప్రధాన ఉపాధ్యాయులు జి. హనుమాన్లు, ఏఎన్ఎం వెంకన్న లక్ష్మి, ఆశ వర్కర్లు. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈర్య తండా అంగన్‌వాడీలో నులిపురుగుల నిర్మూలన మందుల పంపిణీ



**చెన్నారావుపేట జూలై 13 ప్రజావాణి** పిల్లల బంగారు భవిష్యత్తుకు ఆరోగ్యమే పునాది అని, అందుకోసమే నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నామని అంగన్‌వాడీ టీచర్ మేడి సరోజన అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల పరిధిలోని ఈర్య తండా అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఈ మందులను అందజేశారు. చిన్నపిల్లల్లో రక్తహీనతను నివారించేందుకు ఈ మాత్రలు ఎంతో దోహదపడతాయని సరోజన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్, స్థానిక తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# పేదల ఇంటికళ నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





**చెన్నారావుపేట జూలై 13 ప్రజావాణి** పేద ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అవుసుల తండా సర్పంచ్ సహదేవుడ జ్యోతి వెంకన్న అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అవుసుల తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన రవి-శిరీష, వెంకన్న-కవిత, వెంకన్న-అనిత దంపతుల గృహ నిర్మాణాలకు ఆమె భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..లబ్ధిదారులు ఇళ్లను త్వరగా నిర్మించుకుని ప్రభుత్వం అందించే రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని విడతలవారీగా అందుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం పేదలను మోసం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విలీనం తర్వాత పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: మాజీ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

- సీఎంసీ కమిషనర్ సృజనకు వినతిపత్రం
- గత కౌన్సిల్ తీర్మానాల అమలుకు తక్షణ చర్యలు కోరిన మాజీ ఛైర్మన్





**అమీన్‌పూర్, జూలై 13 (ప్రజావాణి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ)లో విలీనమైన అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం అమీన్‌పూర్ సర్కిల్‌లో పర్యటించిన సీఎంసీ కమిషనర్ శ్రీమతి సృజనను మర్యాదపూర్వకంగా కలిసి, గత మున్సిపల్ కౌన్సిల్‌లో ఆమోదం పొందిన తీర్మానాలకు సంబంధించిన ఫైళ్లను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా విలీనానికి ముందు స్థానిక కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, ఇతర మౌలిక వసతుల కల్పన కోసం కౌన్సిల్‌లో అనేక తీర్మానాలు ఆమోదించామని, కార్పొరేషన్‌లో విలీనం అనంతరం ఆ పనులు నిలిచిపోయాయని ఆయన వివరించారు.విలీనం తర్వాత అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో ప్రజలు ప్రాథమిక సౌకర్యాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ప్రజా అవసరాల కోసం ఆమోదించిన తీర్మానాలను నిర్లక్ష్యం చేయకుండా, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు మంజూరు చేసి అమలు ప్రారంభించాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేసి రెండు డివిజన్ల ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని తుమ్మల పాండురంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తులసివనం ప్రతినిధులతో పాటు వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, దేవానంద్,ఉపేందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!





తెలంగాణలోని మరకత శివలింగం- ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.

మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది?పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**చందిప్ప క్షేత్రం చరిత్ర**

సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

**ఆలయ జీర్ణోద్ధరణ**

11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

**ఆలయ విశేషాలు**

చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు

పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

**క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

**సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం**

2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

**పూజోత్సవాలు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.

**ఓం నమః శివాయ**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# జుట్టు సమస్యలకు "మునగాకు"! - ఎలా ఉపయోగించాలో తెలుసా?



జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే కుదుళ్లు దృఢంగా ఉండాలి. ఇందుకోసం పోషకాహారం తీసుకోవడం, సహజసిద్ధమైన హెయిర్? ప్యాక్స్ వేసుకుంటుంటారు చాలామంది. అయితే, ఈ జాబితాలో మునగాకు పొడిని కూడా చేర్చుకోమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో దీన్ని కూరల్లో భాగం చేసుకోమంటున్నారు. అలాగే, ఈ పొడితో హెయిర్ ప్యాక్స్ లేదా మాస్కులు వేసుకోమని సూచిస్తున్నారు. దీనివల్ల కుదుళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని చెబుతున్నారు. మరి,

జిడ్డుదనం దూరం : కుదుళ్లు జిడ్డుగా మారడం వల్ల దురద, చుండ్రు వంటి సమస్యలొస్తాయం టున్నారు నిపుణులు. ఇవి జుట్టు రాలడానికి కారణమవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో మునగాకు పొడి వీటికి విరుగుడుగా పని చేస్తుందని పేర్కొంటున్నారు. ఇందులో ఉండే జింక్ అనేది కుదుళ్లలోని నూనె గ్రంథులు విడుదల చేసే సీబమ్?ను క్రమబద్ధీకరిస్తుందని తెలియజేస్తున్నారు. తద్వారా కుదుళ్లు తేమగా ఉండటంతో పాటు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుందట. కురులు ప్రకాశవంతంగానూ కనిపించేలా చేస్తాయంటున్నారు.

"సరిపోదా శనివారం" - నీలి మేఘమాలవో, నీలాల తారవో!దురద రాకుండా : కొంతమందికి కుదుళ్లలో దురద, పొక్కుల్లా ఏర్పడడం వంటి సమస్యలు వస్తుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి వారు మునగాకు పొడితో తయారు చేసిన హెయిర్ మాస్కులు ఉపయోగించడం.. ఈ పొడిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మునగాకు పొడిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు కుదుళ్లలోని ఆయా సమస్యల్ని దూరం చేయడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయంటున్నారు.ఒత్తిడిని తగ్గిస్తాయి : శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ చర్మ ఆరోగ్యంపైనే కాదు.. కుదుళ్లపైనా ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వీటితో పోరాడే గుణాలున్న మునగాకు పొడిని మనం తీసుకునే ఆహారం, పాటించే బ్యూటీ రొటీన్?లో భాగం చేసుకోమని సూచిస్తున్నారు. ఈ పొడిలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిని సి అనేవి ఫ్రీ రాడికల్స్?తో పోరాడి ఒత్తిడిని తగ్గిస్తాయని తెలియజేస్తున్నారు.

ప్రకాశవంతంగా : జుట్టు ఒత్తుగా పెరగడమే కాదు.. ప్రకాశవంతంగా ఉన్నప్పుడే దాని అందం ఇనుమడిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మునగాకులోని బెహెనిక్ ఆమ్లం ఈ పనుల్ని సమర్థంగా నిర్వర్తిస్తుందని పేర్కొంటున్నారు. ఎందుకంటే, ఈ ఆమ్లం జుట్టుకు సహజసిద్ధమైన కండిషనర్?లా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. తద్వారా ఆశించిన ఫలితాన్ని పొందచ్చట.

కుదుళ్లు దృఢంగా : కుదుళ్లు ఆరోగ్యంగా, దృఢంగా ఉన్నప్పుడే జుట్టు ఒత్తుగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# కోటి జన్మల పుణ్యఫలం అందించే దక్షిణ కాశీ- కడపలోని ఈ మహిమాన్విత శివక్షేత్రం గురించి తెలుసా?



: తనను ఆశ్రయించిన భక్తుల పాపాలు పోగొట్టి ముక్తిని ప్రసాదించే పరమేశ్వరుడు వెలసిన ఎన్నో క్షేత్రాలు పుణ్యక్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. మన సనాతన ధర్మం సర్వాధార చైతన్యమే శివుడిని అంటోంది. సాలెపురుగు, సర్పం, ఏనుగు వంటి మూగజీవాలకు కూడా మోక్షాన్ని ప్రసాదించి శివుడు భోళాశంకరుడయ్యాడు. ఈ సకల చరాచర సృష్టి మొత్తం పరమేశ్వరుడు వ్యాపించి ఉన్నాడు. అజ్ఞానంతో మనమే శంకరుని ఉనికి కనిపెట్టలేక ఆలయాలు నిర్మించి పూజోత్సవాలు జరుపుకుంటున్నాం. అందుకే తన భక్తుల కోసం శివుడు అనేక ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసాడు.

## దక్షిణ కాశీ ఈ క్షేత్రం

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రం కడప జిల్లా పులివెందుల సమీపంలోని లింగాల మండల పార్నపల్లెలో వెలసి ఉంది. దక్షిణ కాశీగా పేరొందిన ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు కొలువై పూజలందుకుంటున్నాడు. సాధారణంగా శివుని ఆలయాలు తూర్పు ముఖంగా ఉంటాయి. కానీ కోన మల్లేశ్వరం క్షేత్రంలో మాత్రం శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి ఉన్నాడు. ఈ క్షేత్రంలో శివలింగాన్ని కణ్వమహర్షి ప్రతిష్ఠించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

## స్థల పురాణం

పురాణాల ప్రకారం ఈ ప్రదేశంలో కణ్వమహర్షి శివలింగాన్ని ప్రతిష్ఠించి తపస్సు చేసినట్లుగా తెలుస్తోంది. సీతారామలక్ష్మణులు కూడా తమ వనవాస ప్రాంతంలో ఈ క్షేత్రాన్ని దర్శించి పూజలు జరిపినట్లుగా తెలుస్తోంది. కాలక్రమేణా పాండవుల మనవడు, పరీక్షిత్తు మహారాజు కుమారుడైన జనమేజయుడు కోన మల్లేశ్వరం ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణాన్ని అనుసరించి స్పష్టం అవుతోంది.

## మునులు తపస్సు చేసిన పుణ్య ప్రదేశం

పూర్వం ఒకానొకసారి ఐదుగురు మునీశ్వరులు తూర్పు నుంచి పడమర వైపుకు ప్రవహించే నదీ తీరంలో తపస్సు చేయాలని భావించి కాలినడకన తిరుమల నుంచి బయల్దేరారు. కడప జిల్లా గండి క్షేత్రం వద్ద పాపాఘ్ని నది తూర్పు నుంచి పడమరకు ప్రవహిస్తుండడంతో వారు ఆ నదీ తీరంలో తపస్సు చేసుకుంటూ అక్కడే ఉన్నారు.

'కోన' కు చేరుకున్న మునీశ్వరులు కాలక్రమేణా జనసంచారం పెరగడంతో మునీశ్వరులు అక్కడ నుంచి కాలిబాటన బయలుదేరి 'కోన' ప్రదేశానికి చేరుకున్నారు. ఆ మునీశ్వరులు ఈ ప్రాంతాన్ని కణ్వమహర్షి, సీతారాములు నడయాడిన పవిత్ర ప్రదేశంగా తమ దివ్యదృష్టితో గుర్తించి అక్కడే తమ తపస్సును కొనసాగించారు.

## శివ సాక్షాత్కారం

ఒకసారి ఆ మునీశ్వరులకు శివుడు స్వప్నంలో దర్శనం ఇస్తాడు. దాంతో ఆ మునులు తత్పురుష, వాయవ్య, అమోఘ, మృత్యుంజయ, అగ్ని జ్యోత్స్న అనే ఐదు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాలు నేటికీ అక్కడ దర్శనమిస్తాయి.

## ఆలయ విశేషాలు

గర్భాలయంలో శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి భక్తుల పాలిట కొంగుబంగారమై పూజలందుకుంటున్నాడు. ఆలయ ప్రాంగణంలో చాముండేశ్వరి దేవి, పార్వతి దేవి, హనుమంతుడు, దత్తాత్రేయ స్వామి వంటి దేవీ దేవతల ఉపాలయాలున్నాయి. ముందుగా పరమశివుని దర్శించుకున్న అనంతరం భక్తులు ఈ దేవీదేవతలను కూడా దర్శించుకుంటారు.

## పూజోత్సవాలు

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రంలో కార్తిక మాసంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. అలాగే మాఘమాసంలో వచ్చే నాలుగు సోమవారాలు, మహాశివరాత్రి పూజలు వీక్షించడానికి స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

పరమ పవిత్రం కోనేటి స్నానం

కోన మల్లేశ్వరం క్షేత్రంలో ఉన్న పవిత్ర కోనేటిలో ఉన్న నంది నోటి నుంచి నిత్యం జలప్రవాహం ఉంటుంది. ఈ పవిత్ర కోనేటిలో స్నానం చేసి శివుని దర్శించుకుంటే పంచారామాలు, కాశీ క్షేత్రాన్ని దర్శించిన ఫలితం లభిస్తుందని విశ్వాసం.

## కోటి జన్మల పుణ్యఫలం

కార్తిక మాసం చివరి సోమవారం రోజు మునీశ్వరులు అదృశ్య రూపంలో వచ్చి ఈ కోనేటిలో స్నానం చేసి పరమశివుని పూజిస్తారని విశ్వాసం. అతి ప్రాచీనమైన, మహిమాన్వితమైన ఈ క్షేత్రాన్ని సందర్శించి శివయ్యకు పూజలు జరిపిస్తే విద్యాప్రాప్తి, వివాహం, ఉద్యోగం, రుణ విమోచనం, సంతానప్రాప్తి కలుగుతాయని విశ్వాసం. అసలు ఈ క్షేత్ర దర్శనమే కోటి జన్మల పుణ్యఫలమని భక్తుల విశ్వాసం.

ఈ మహిమాన్వితమైన క్షేత్రాన్ని దర్శించి మనం కూడా శివయ్య అనుగ్రహాన్ని పొందుదాం.

## ఓం నమః శివాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ విషయం.

# పని మీద నుంచి దృష్టి మళ్లుతోందా?



ఎక్కడో ఉండి ఏదో ఆలోచిస్తాం. రకరకాల వ్యాపకాల్లో మునిగిపోయి అన్యమనస్కంగా ఉంటాం. ఫోన్?కు వచ్చే నోటిఫికేషన్లపై శ్రద్ధ పెట్టి చేస్తున్న పనిపై ఏకాగ్రత నిలపలేకపోతున్నాం. దృష్టిని ఆకర్షించే ఈ ఫీచర్లు మనలో ఒత్తిడిని పెంచి, ఉత్పాదకతను తగ్గిస్తాయని పరిశోధనలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో మన ఏకాగ్రతను తిరిగి పొందడానికి మార్గాలున్నాయంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

మనిషి మెదడులోని కొన్ని ప్రాంతాల నెట్?వర్క్ మన శ్రద్ధను నియంత్రిస్తుందట. దీనివల్ల మనం సంబంధిత సమాచారంపై దృష్టి పెట్టి, మిగతా వాటిని నియంత్రిస్తామని నిపుణులు చెబుతున్నారు. మన లక్ష్యాలు ఏంటి? చుట్టూ ఉన్న ప్రపంచంలో ఏం జరుగుతోంది? అనే వాటి మధ్య సమతుల్యతే మన దృష్టిని మళ్లిస్తుందని చెబుతున్నారు. దీని అర్థం.. ఆకస్మిక లేదా అత్యవసర సంఘటనలు మన దృష్టిని ఆకర్షించి అప్పటికే చేయాలనుకుంటున్న పనిసాంకేతికతతో ఏం చేటు?: సోషల్ మీడియాలో పోస్టులు, లైక్?లు లాంటివి పని సమయంలో ఏకాగ్రతకు అంతరాయం కలిగిస్తుంటాయంటున్నారు నిపుణులు. ఇవి మన ప్రాథమిక దృష్టిని నేరుగా దెబ్బతీయవట. కానీ, పనుల మధ్య తరచుగా మారేలా చేస్తూ ఏకాగ్రతను చెడగొడతాయని చెబుతున్నారు. అయితే, మల్టీ టాస్కింగ్?పై అపోహ ఏమిటంటే.. మనం ఒకేసారి రెండు కష్టమైన పనులను చేయగలమని అర్థం. అయితే, మన శ్రద్ధకు పరిమితమైన సామర్థ్యం ఉంటుందట. అంటే, మన చుట్టూ జరుగుతున్న ప్రతిదాన్నీ మనం ఏక కాలంలో గ్రహించలేమని వివరిస్తున్నారు. మల్టీటాస్కింగ్ అంటే వాస్తవానికి ఒకేసారి చేయడం కాదు, రెండు పనుల మధ్య వేగంగా మారడం (టాస్క్ స్విచింగ్) మాత్రమే. ఈ క్రమంలో ఓ పని ఎంత సుపరిచితమైనా టాస్క్ స్విచింగ్? అనేది మనం ఒకటి లేదా రెండు పనులను చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని పరిశోధనలు చెబుతున్నారు.

కొన్ని చిన్న జీవన శైలి మార్పులు చేసుకోవడం ద్వారా మన ఏకాగ్రతను పెంపొందించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!ఆ పరధ్యానాల్ని పరిమితం చేయండి : ఎలక్ట్రానిక్ పరికరాల నుంచి వచ్చే పరధ్యానాల్ని ఫోన్?లో 'ఫోకస్' మోడ్?లను సెటప్ చేయడం ద్వారా పరిమితం చేయొచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, పని లేదా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు.. మనకు వచ్చే నోటిఫికేషన్?ల సంఖ్యను పరిమితం చేస్తే పరధ్యానాలు వాటంతటవే ఫిల్టర్ అవుతాయంటున్నారు.యాప్?ల నుంచి వచ్చే అన్ని నోటిఫికేషన్?లను ఆఫ్ చేసి, వాటిని తనిఖీ చేయడానికి నిర్దిష్ట సమయాలను షెడ్యూల్ చేసుకోవాలని సూచిస్తున్నారు

భోజనానికి 10 నిమిషాల ముందు మిమ్మల్ని మీరు జవాబుదారీగా ఉంచుకోవడానికి టైమర్?లను సెట్ చేసుకోవాలని సలహా ఇస్తున్నారు.మీ స్క్రీన్ సమయాన్ని ట్రాక్ చేసే యాప్?లు సహాయపడొచ్చని తెలియజేస్తున్నారు. మొబైల్ గేమ్?లకు దూరంగా ఉండటం మేలటకార్యకలాపాల్ని ఎంచుకోండి :పనుల మధ్య నిరంతరం మారడం మన ఏకాగ్రతను బలహీనపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీన్ని అధిగమించడానికి నిరంతర శ్రద్ధ అవసరమయ్యే కార్యకలాపాలకు ప్రాధాన్యం సూచిస్తున్నారు.సంగీతం వాయించడం, ఆటల పోటీలు వంటి లీనమయ్యే కార్యకలాపాలను వారానికి కొన్ని సార్లు చేస్తే మెరుగుపడుతుం దంటున్నారుఆరోగ్యకరమైన జీవనశైలిలోని అనేక అంశాలు, నిద్ర, వ్యాయామంతో

డిజిటల్?కు దూరంగా :నిద్రపోయే ముందు మొబైల్ ఫోన్లు ఉపయోగించకుండా, వాటిని బెడ్?రూమ్?కి దూరంగా ఉంచే వ్యక్తులు బాగా నిద్రపోతారని, కదా అని వెంటనే డిజిటల్ పరికరాన్ని తీసుకోవద్దంటున్నారు నిపుణులు.

మనస్సును స్వేచ్ఛగా సంచరించనివ్వడానికి క్రమం తప్పకుండా విరామం తీసుకోవడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మెదడు సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి, విభిన్న భావనలు, అనుభవాల మధ్య కొత్త సంబంధాలను ఏర్పరచుకోవడానికి వీలు కల్పిస్తుందని పేర్కొంటున్నారు. తద్వారా సృజనాత్మకత పెరుగుతుందంటున్నారు.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# అభిషేక్ శర్మ ఖాతాలో విచిత్రమైన రికార్డు..!



సౌతాంప్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఆఖరి ఐదో టీ20 మ్యాచ్ టీమిండియాకు ఏమాత్రం కలిసిరాలేదు. ఈ మ్యాచ్‌లో భారత్ ఘోర పరాజయం పాలై సిరీస్‌ను చేజార్చుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచులో టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ ఓ అరుదైన రికార్డు సాధించాడు. సౌతాంప్టన్ మ్యాచులో అభిషేక్ శర్మ ఒక విచిత్రమైన, ఎవరూ ఊహించని అంతర్జాతీయ క్రికెట్ మైలురాయిని అందుకొని రికార్డు పుస్తకాల్లోకి ఎక్కాడు. అభిషేక్ శర్మ.. వన్డే లేదా టెస్ట్ ఫార్మాట్ ఆడకుండా.. అత్యధిక టీ20 మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా నిలిచాడు. శనివారం భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన ఐదో టీ20 మ్యాచులో అతడు ఈ ఫీట్ సాధించాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్.. టీమిండియా తరపున ఇప్పటివరకు 53 టీ20 మ్యాచులు ఆడాడు. ఈ క్రమంలోనే వెస్టిండీస్ మాజీ స్పిన్నర్ శామ్యూల్ బద్రీని అధిగమించాడు. అతడు గతంలో టెస్ట్ లేదా వన్డే ఫార్మాట్ ఆడకుండా జాతీయ జట్టు తరపున అత్యధికంగా 52 టీ20లు ఆడాడు. కాగా ఇటీవల భారత జట్టు టీ20 క్రికెట్‌లో పేలవ ప్రదర్శన చేస్తోంది. ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో వరుసగా వైట్ వాష్‌కు గురైంది. దీంతో 1601 రోజుల తర్వాత ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ స్థానాన్ని కోల్పోయింది. వరుసగా రెండు టీ20 ప్రపంచకప్ టైటిల్స్ సాధించిన టీమిండియా.. ఇలాంటి ఫలితాలు అందుకోవడం పట్ల క్రీడా విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు సిరీస్‌లలోనూ అభిషేక్ శర్మ మోస్తరు ప్రదర్శన చేశాడు. ఇంగ్లాండ్‌లో ఐదో టీ20లో సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. ఈ మ్యాచులో టీమిండియా చిత్తుగా ఓడిపోయింది.

# చిరస్మరణీయ విజయం

**• లార్డ్స్ టెస్టులో టీమిండియా చారిత్రాత్మక గెలుపు • ఇంగ్లాండ్‌ను చిత్తుగా ఓడించిన భారత్ • రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత బ్యాటర్ల జోరు**




టీమ్‌ఇండియా మహిళల క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్టులో హర్మన్‌సేన 270 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. క్రికెట్‌కు పుట్టినిల్లుగా భావించే లార్డ్స్ మైదానంలో టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించడం భారత మహిళల క్రికెట్‌లో ఇది చరిత్రాత్మకం. రెండో ఇన్నింగ్స్‌లో 457 పరుగుల భారీ టార్గెట్ ఛేదనలో ఇంగ్లాండ్ 186 పరుగులకు కుప్పకూలింది. భారత బౌలర్లలో స్నేహ్ రాణా 4, సయాలి, క్రాంతి గౌడ్, దీప్తి శర్మ తలో 2 వికెట్లు పడగొట్టారు. ఇంగ్లాండ్ భారీ ఛేదనలో ఓవర్‌నైట్ స్కోర్ 130-6తో నాలుగో రోజు ఆట ప్రారంభమైంది. అయితే మునుపటి రోజు జోరును కొనసాగించిన టీమ్‌ఇండియా అమ్మాయిలు అదే జోష్‌లో టపటపా వికెట్లు పడగొట్టారు. దీంతో ఇంగ్లాండ్ ఓవర్‌నైట్ స్కోరుకు 56 పరుగులో జోడించి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. క్రీజులో కుదురుకొని హాఫ్ సెంచరీ సాధించిన అమీ జోన్స్ (54)ను స్నేహ్ రాణా ఔట్ చేసి మళ్లీ వికెట్ల వేట మొదలు పెట్టింది. ఆ తర్వాత 33 బంతులు ఎదుర్కొని ఒకే ఒక్క పరుగు చేసిన ఇస్సీ వాంగ్‌ను దీప్తి శర్మ క్లీన్ బౌల్డ్ చేసింది. ఆ తర్వాత కాసేపటికే లారెన్ (0)ను కూడా దీప్తినే వెనక్కి పంపింది. అయితే చివర్లో ఎకిల్‌స్టోన్ (50) కాసేపు నిలదొక్కుకోవడంతో భారత్ విజయం కాస్త ఆలస్యం అయ్యింది. చివరికి ఆమెను స్నేహ్ రాణా ఔట్ చేసి భారత్‌కు చరిత్రాత్మక విజయాన్ని అందించింది. తొలి ఇన్నింగ్స్‌లో లభించిన భారీ లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్, ఇంగ్లాండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును పరిగెత్తించింది. మూడో రోజు ఆటలో ఇంగ్లాండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 29 ఓవర్లు ముగిసే సరికి 100/5తో నిలిచింది. ఇంగ్లాండ్ విజయానికి ఇంకా 357 పరుగులు అవసరం కాగా.. భారత్ మరో ఐదు వికెట్లు సాధిస్తే చరిత్రాత్మక విజయం సాధిస్తుంది. ఓవర్ నైట్ స్కోరు 154/1తో మూడో రోజు ఆట ప్రారంభించిన భారత్ కాసేపటికే వికెట్ కోల్పోయింది. జట్టు స్కోరు 161 వద్ద స్మృతి మంధాన 70 రన్స్ చేసి ఔట్ అయింది. అయితే యస్తికా భాటియా మాత్రం అదరగొట్టింది. లార్డ్స్‌లో శతక్కొట్టి.. టెస్ట్ క్రికెట్‌లో ఇక్కడ సెంచరీ చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచింది. 113 పరుగులు చేసిన అనంతరం ఆమె పెవిలియన్ చేరింది. ఆమె ఔట్ అయిన తర్వాత టీమిండియా వరుసగా వికెట్లు కోల్పోయింది. చివర్లో రిచా ఘోష్ 50 రన్స్ నాటౌట్‌తో భారత్ భారీ స్కోరు చేసింది. 341/7 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఇంగ్లాండ్ ముందు 457 పరుగుల భారీ లక్ష్యాన్ని నిలిపింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయినప్పటికీ భారత్ తొలి రోజు నుంచే పూర్తిగా ఆధిపత్యం చలాయించింది. ఏ దశలోనూ ఇంగ్లాండ్ విజయం దిశగా సాగలేదు. తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ స్మృతి మంధాన (83 పరుగులు), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (58 పరుగులు), దీప్తి శర్మ (57 పరుగులు) ముగ్గురూ హాఫ్ సెంచరీలతో రాణించడంతో భారత్ పోరాడగలిగే 285 పరుగులు చేయగలిగింది. ఆ తర్వాత తొలి బౌలింగ్‌లోనూ అదే సత్తా చాటుతూ ప్రత్యర్థిని 170 రన్స్‌కే ఆలౌట్ చేసింది. టీమ్‌ఇండియా ప్లేయర్లు క్రాంతి గౌడ్, యస్తికా భాటియా తమతమ కెరీర్‌లో అరుదైన ఘనత సాధించారు. రెండో రోజు ఆటలో తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లతో సత్తా చాటి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించిన క్రాంతి గౌడ్ తన పేరును లార్డ్స్ ఆనర్స్ బోర్డులో లిఖించుకుంది. దీంతో ఈ గౌరవం అందుకున్న తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డు సాధించింది. అంతకుముందు ఏ మహిళా ప్లేయర్‌కు కూడా ఈ గౌరవం దక్కలేదు. ఆ తర్వాత మూడో రోజు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ కీపర్ బ్యాటర్ యస్తికా భాటియా శతకం బాదేసింది. వన్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భాటియా 158 బంతులు ఎదుర్కొని 113 పరుగులు చేసింది. ఇందులో 14 ఫోర్లు ఉన్నాయి. దీంతో లార్డ్స్ మైదానంలో టెస్ట్ సెంచరీ సాధించిన తొలి మహిళా క్రికెటర్‌గా యస్తికా భాటియా చరిత్ర సృష్టించింది. ఫలితంగా ఆమె పేరు కూడా అక్కడి ప్రఖ్యాత 'ఆనర్స్ బోర్డు'పై కెక్కింది. ఇది భారత క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయంగా చెప్పవచ్చు. అయితే భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీలాంటి బ్యాటర్లకు సైతం లార్డ్స్‌లో సెంచరీ సాధించడం సాధ్యం కాలేదు. అలాంటిది 26ఏళ్ల యస్తిక ఈ ఘనత అందుకుంది. ఇక లార్డ్స్‌లో శతకం బాదిన భారత 11వ క్రికెటర్‌గానూ నిలిచింది. వినూ మన్కడ్, దిలీప్ వెంగ్‌సర్కార్, గుండప్ప విశ్వనాథ్, రవిశాస్త్రి, మహ్మద్ అజారుద్దీన్, సౌరభ్ గంగూలీ, అజిత్ అగార్కర్, రాహుల్ ద్రవిడ్, కేఎల్ రాహుల్ అజింక్యా రహానే లార్డ్స్‌లో టెస్టు సెంచరీలు చేశారు. సంక్షిప్త స్కోర్లు:భారత్:తొలి ఇన్నింగ్స్ - 285/10రెండో ఇన్నింగ్స్ - 347/7 (డిక్లేర్డ్)ఇంగ్లాండ్:తొలి ఇన్నింగ్స్ - 170/ 10రెండో ఇన్నింగ్స్ - 186 / 10

# హెడ్ కోచ్ పదవికి మెక్‌కల్లమ్ రాజీనామా..!



ఇంగ్లాండ్ ప్రధాన కోచ్ పదవికి బ్రెండన్ మెక్‌కల్లమ్ రాజీనామా చేశాడు. ఇటీవల జట్టు చెత్త ప్రదర్శనతో విమర్శల పాలైన మెక్‌కల్లమ్ ఆదివారం (జులై 12, 2026) తాను కోచ్‌గా వైదొలుగుతున్నట్టు అధికారికంగా ప్రకటించాడు. 2022 నుంచి బెన్ స్టోక్స్‌తో కలిసి 'బజ్ బాల్' క్రికెట్‌ను ప్రపంచానికి పరిచయం చేసిన అతడు.. తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నాడు. బెన్ స్టోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోజుల వ్యవధిలోనే మెక్ కల్లమ్ .. తప్పుకోవడం గమనార్హం. మెక్‌కల్లమ్ నిష్క్రమణ బాజ్ బాల్ శకానికి ముగింపు పలికినట్లయింది. మెక్‌కల్లమ్ 2022 నుంచి ఇంగ్లాండ్ టెస్ట్ కోచ్‌గా ఉన్నాడు. 2025లో వైట్-బాల్ జట్లకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. "టెస్ట్ జట్టుకు కోచింగ్ ఇవ్వడం అంటే నాకు చాలా ఇష్టం. మేం కలిసి సాధించిన వాటిపై గర్వపడుతున్నా. ఈ కాలంలో ఎన్నో నమ్మశక్యంకాని విజయాలు, అదే సమయంలో కఠిన ఫలితాలు చూశాం. కానీ ఇదంతా ఆటలో భాగమే. టెస్ట్ జట్టుకు హెడ్ కోచ్ పదవిని అదృష్టం, గౌరవంగా భావిస్తున్నా. నా ఈ ప్రయాణంలో మాకు మద్దతు ఇచ్చిన ఆటగాళ్లు, సిబ్బంది, అభిమానులకు కృతజ్ఞతలు. ఇప్పుడు నా దృష్టి వైట్ బాల్ జట్లకు కోచింగ్ ఇవ్వడంపై ఉంటుంది" అని మెక్ కల్లమ్ తన ప్రకటనలో పేర్కొన్నాడు. 2022లో ఇంగ్లాండ్ టెస్ట్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన మెక్‌కల్లమ్.. అప్పటి కెప్టెన్ బెన్ స్టోక్స్‌తో కలిసి దూకుడైన ఆటకు శ్రీకారం చుట్టాడు. దీనికే 'బజ్‌బాల్' అని పేరొచ్చింది. ప్రారంభంలో బజ్ బాల్ మెరుగైన ఫలితాలు ఇచ్చింది. న్యూజిలాండ్ (3-0), దక్షిణాఫ్రికా (2-1)తో సిరీస్‌లు గెలుచుకుంది. పాకిస్థాన్‌పై 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. కానీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్‌లో మాత్రం ఇప్పటివరకు ఫైనల్ చేరలేకపోయింది. ఇంగ్లాండ్ 2021-23 సైకిల్‌లో నాలుగో స్థానంలో, 2023-25 సైకిల్‌లో ఐదో ప్లేసులో నిలిచింది. ప్రస్తుతం 2025-27 స్టాండింగ్స్‌లో ఏడవ స్థానంలో ఉంది. ఇంగ్లాండ్ ఇటీవల టెస్టుల్లో పేలవ ఫలితాలు అందుకుంది. ఈ ఏడాది ప్రారంభంలో ఆస్ట్రేలియాలో ఇంగ్లాండ్ 4-1తో యాషెస్‌లో పరాజయం పాలైంది. గత నెలలో న్యూజిలాండ్ చేతిలో 2-1 తేడాతో స్వదేశంలో టెస్టు సిరీస్ ఓడిపోయింది.

# చెన్నై హెడ్ కోచ్ పదవికి ఫ్లెమింగ్ రాజీనామా..



## కొత్త కోచ్ రేసులో హేమంగ్ బదానీ, ద్రవిడ్

ఐపీఎల్ చరిత్రలోనే విజయవంతమైన కోచ్‌ల్లో ఒకరైన స్టీఫెన్ ఫ్లెమింగ్ చెన్నై సూపర్ కింగ్స్ తో తన అనుబంధాన్ని ముగించారు. ఏకంగా 18 ఏళ్లపాటు సీఎస్కేతో కలిసి పని చేసిన ఆయన చెన్నై హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. తాము, ఫ్లెమింగ్ ఉమ్మడిగా ఈ నిర్ణయానికి వచ్చినట్లు చెన్నై సూపర్ కింగ్స్ సోమవారం ప్రకటించింది. చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం సంధి దశలో ఉంది. సీఎస్కేకు క్రేజ్ తీసుకొచ్చిన ధోనీ కెరీర్ చరమాంకంలో ఉంది. దీంతో రుతురాజ్ గైక్వాడ్‌కు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించారు. గత మూడు సీజన్లలో చెన్నై ఆశించిన స్థాయిలో విజయాలు సాధించలేకపోయింది. 2024, 2025, 2026 సీజన్లలో లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. చెన్నై సూపర్ కింగ్స్ సిస్టర్ ఫ్రాంచైజీ అయిన టెక్సాస్ సూపర్ కింగ్స్ సైతం ఈ ఏడాది మేజర్ లీగ్ క్రికెట్‌లో చివరి స్థానానికి పరిమితమైంది. ఈ జట్టు బాధ్యతలను కూడా ఫ్లెమింగ్ పర్యవేక్షించేవారు. ఫ్రాంచైజీకి చెందిన జట్లు వరుసగా విఫలం అవుతున్న నేపథ్యంలో ఫ్లెమింగ్‌తో అనుబంధాన్ని సూపర్ కింగ్స్ తెంచుకుందని భావిస్తున్నారు. ఐపీఎల్‌తోపాటు అమెరికా, సౌతాఫ్రికాల్లోని సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీల బాధ్యతల నుంచి కూడా ఫ్లెమింగ్ తప్పుకున్నారు. 2008లో ఐపీఎల్ తొలి సీజన్లో ఆటగాడిగా చెన్నై సూపర్ కింగ్స్‌తో అనుబంధాన్ని మొదలుపెట్టిన ఫ్లెమింగ్.. 2009 సీజన్లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. 2026 సీజన్ ముగిసే వరకు ఆయన సీఎస్కే ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 17 ఏళ్లకుపైగా చెన్నై హెడ్ కోచ్‌గా వ్యవహరించిన న్యూజిలాండ్ మాజీ కెప్టెన్.. బలమైన ఆధునిక క్రికెట్ సామ్రాజ్యాన్ని నిర్మించారు. ఫ్లెమింగ్ మార్గదర్శకత్వంలో చెన్నై సూపర్ కింగ్స్ ఐదు ఐపీఎల్ టైటిల్స్ సాధించడంతోపాటు రెండు ఛాంపియన్స్ లీగ్ టైటిళ్లు గెలుపొందింది. 12సార్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన సీఎస్కే పదిసార్లు ఫైనల్‌కు చేరుకుంది. కోచ్ ఫ్లెమింగ్, కెప్టెన్ ధోనీ మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయి. వీరిద్దరికీ మేనేజ్‌మెంట్ పూర్తి స్వేచ్ఛను ఇవ్వడంతో చెన్నై సూపర్ కింగ్స్ ఈ స్థాయిలో విజయాలు సాధించగలిగింది. ఫ్రాంచైజీ క్రికెట్లో ఆటగాళ్లు, సహాయక సిబ్బందిపై తీవ్రమైన ఒత్తిడి ఉంటుంది. కానీ ధోనీ, ఫ్లెమింగ్ కలిసి డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం ఎప్పుడూ ప్రశాంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. వీరిద్దరూ ఒకరి నిర్ణయాలను మరొకరు గౌరవిస్తూ.. తమ పరిధులను అర్థం చేసుకుంటూ.. ప్రశాంతంగా పని చేసుకొని పోయేవారు. ఒకరిపై మరొకరికి అపారమైన నమ్మకం ఉండేది. సీఎస్కే తరపున ఆడిన చాలా మంది ఆటగాళ్లు అక్కడి డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం గురించి ఇప్పటికీ గొప్పగా చెబుతుంటారు. "పద్దెనిమిదేళ్లు అనేది స్పోర్ట్స్‌లో లైఫ్ టైమ్, పూర్తి కృతజ్ఞతా భావంతో నేను వీడ్కోలు పలుకుతున్నా. సీఎస్కేతో నేను గడిపిన కాలం నా కోచింగ్ కెరీర్లోనే ఎంతో గొప్పది. మనం సాధించిన ప్రతి దానికీ నేను గర్విస్తున్నాను. మనం ఎన్నో మర్చిపోలేని విజయాలను ఆస్వాదించాం, ఎన్నో క్లిష్ట పరిస్థితులను అధిగమించాం. జీవితాంతం నాతో నిలిచిపోయే జ్ఞాపకాలను సంపాదించుకున్నాను" అని చెన్నై హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకుంటున్న సందర్భంగా స్టీఫెన్ ఫ్లెమింగ్ వ్యాఖ్యానించారు. ఫ్లెమింగ్ హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకుంటున్న వేళ సీఎస్కే ఫ్రాంచైజీ యజమాని రూపా గురునాథ్, మేనేజింగ్ డైరెక్టర్ కాశీ విశ్వనాథ్ ఆయనపై ప్రశంసలు గుప్పించారు. ఎలా ఆడాం అనేదే కాకుండా ఓ ఫ్రాంచైజీగా ఎలాంటి స్థానానికి చేరుకోవాలనుకున్నామో నిర్దేశించడంలో ఫ్లెమింగ్ ఎంతో తోడ్పాటును అందించారని కాశీ విశ్వనాథ్ తెలిపారు. నిలకడ, అణకువ, జట్టు ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం ఇవ్వడం అనే విలువలపై ఆధారపడిన ఓ గొప్ప సంస్కృతిని ఫ్లెమింగ్ నిర్మించారంటూ సీఎస్కే ఎండీ కొనియాడారు.

# మళ్లీ బిజీగా మారిన నటి లయ

## వదలను సినిమా 17న విడుదల



అందాల నటి లయ 'భద్రం కొడుకో' చిత్రంతో బాలనటిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 'స్వయంవరం'తో హీరోయిన్ గా ఎదిగింది. ఫస్ట్ ఇన్నింగ్స్ లో పలు అర్థవంతమైన చిత్రాలలో నటించిన లయ... ఉత్తమ నటిగా నంది అవార్డులు అందుకుంది. అయితే ఆ తర్వాత వివాహానంతరం అమెరికాకు వెళ్ళిపోవడంతో కొన్నేళ్ళు నటనకు దూరంగా ఉంది. ఆ మధ్య రవితేజ 'అమర్ అక్బర్ ఆంథోని' మూవీలో తన కూతురుతో కలిసి మెరుపులా మెరిసన లయ... గత యేడాది 'తమ్ముడు' సినిమాతో రీ-ఎంట్రీ ఇచ్చింది. నితిన్ హీరోగా నటించిన ఆ సినిమా లయ అక్కగా నటించింది. కానీ ఆ సినిమా నిరాశ పర్చింది. ఆ తర్వాత తనకు బాగా కలిసి వచ్చిన శివాజీ సరసన లయ 'సంప్రదాయని సుప్పిని సుద్దపూసని' చిత్రంలో నాయికగా నటించింది. కానీ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. గతంలో జగపతిబాబు సరసన 'మనోహరం'లో నటించి మంచి పేరు తెచ్చుకున్న లయ ఇప్పుడు మరోసారి ఆయనతోనే 'వదలా' చిత్రంలో చేస్తోంది. హృతికా శ్రీనివాస్ కీలక పాత్ర పోషించిన 'వదలా' హారర్ నేపథ్యంలో తెరకెక్కిన ఫ్యామిలీ డ్రామా. ఈ సినిమాను ఆకెళ్ళ వి కృష్ణ తెరకెక్కించాడు. మూడు వారాల క్రితమే విడుదల కావాల్సిన ఈ సినిమాకు మరింత మెరుగులద్ది జూలై 17న విడుదల చేస్తున్నట్టు జగపతి బాబు తెలిపారు. విశేషం ఏమంటే... గతంలో శ్రీకాంత్ సరసన పలు చిత్రాలలో నటించిన లయ ఇప్పుడు 'మిస్టర్ మిడిల్ క్లాస్'మూవీలో హీరోయిన్ గా నటించింది. ఇందులో రాజేంద్ర ప్రసాద్ వేంకటేశ్వర స్వామిగా నటిస్తున్నారు. ఈ సోషియో ఫాంటసీ మూవీని జి. నాగేశ్వరరెడ్డి డైరెక్ట్ చేశారు. ఈ సినిమా కూడా జూలై 17నే రాబోతోంది. ఇలా సెకండ్ ఇన్నింగ్స్‌లో లయ హీరోయిన్ గా నటించిన రెండు సినిమాలు ఒకే రోజు రావడం కాకతాళీయం.ఇదే విషయాన్ని 'వదలా' చిత్ర నిర్మాతల్లో ఒకరైన తమ్మారెడ్డి భరద్వాజ దగ్గర ప్రస్తావించినప్పుడు ఆయన చాలా స్పోర్టివ్‌గా ఈ అంశాన్ని తీసుకున్నారు. 'ప్రతి వారం ఐదారు సినిమాలు వస్తూనే ఉంటాయి. అందులో బాగున్న సినిమాలను ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. లయ నటించిన రెండు సినిమాలు ఒకే రోజు రావడం తప్పేమీ కాదు. నిర్మాతలం ఎవరి వీలును బట్టి వాళ్ళం సినిమాలు రిలీజ్ చేస్తుంటాం. ఏ సినిమా బాగుంటే అది ఆడుతుంది... అంతే!' అని అన్నారు. ఈ వీకెండ్‌లో ఎనిమిది చిత్రాలు విడుదల అవుతుండగా, అందులో లయవి రెండు సినిమాలు. మరి వీటిల్లో ఏయే సినిమాలు ప్రేక్షకాదరణ పొందుతాయో చూడాలి.

## 24న సందడి చేయనున్న 'జన నాయగన్'

### ఓవర్‌సీస్‌లో అన్‌కట్ వర్షన్ విడుదల



ఏడు నెలల నిరీక్షణకు చెక్ పెడుతూ.. 'జన నాయగన్' జులై 24న సందడి చేయనుంది. విజయ్ కథానాయకుడిగా తెరకెక్కిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు పలు సూచనలు చేసిన విషయం తెలిసిందే. బోర్డు చెప్పిన మార్పులను చేసి చిత్రబృందం దీన్ని విడుదల చేసేందుకు సిద్ధమైంది. అయితే ఓవర్సీస్‌లో మాత్రం ఈ సినిమా అన్‌కట్ వెర్షన్ విడుదల కానుంది. భారత్‌లో పలు కట్స్ విధించినప్పటికీ, యూకే లో మాత్రం ఈ చిత్రం ఎలాంటి కట్స్ లేకుండా ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్కడ ఈ సినిమాను ఎలాంటి మార్పుల్లేకుండానే విడుదల చేసేందుకు అనుమతి లభించింది. ఇక విజయ్ ఇప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రి కావడంతో సినిమా టైటిల్ కార్డులోనూ మార్పు చేశారు. గతంలో దళపతి విజయ్ అనే టైటిల్ కార్డు.. ఇప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌గా మారనుంది. హెచ్.వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 12 మార్పులు సూచించి 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. విజయ్ నేతృత్వంలోని రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' ప్రస్తావన ఉన్న డైలాగ్‌లను తొలగించడంతో పాటు కొన్ని పదాలను మ్యూట్ చేయాలని.. మరికొన్ని సన్నివేశాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో త్వరలోనే

## ధనుష్ సినిమాలో విజయ్ సేతుపతి?..



జాతీయ అవార్డు గ్రహీతలు, నటుడు ధనుష్, దర్శకుడు వెట్రిమారన్ కాంబినేషన్‌లో వస్తున్న సరికొత్త చిత్రం 'తమిళ్ మురుగన్'. ఇటీవలే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను రేకెత్తించింది. అయితే, ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి ఈ ఫస్ట్ లుక్‌ను తన సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో కోలీవుడ్‌లో సరికొత్త చర్చ మొదలైంది. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి కూడా ఒక కీలక పాత్ర పోషిస్తున్నారంటూ ఊహాగానాలు జోరందుకున్నాయి.వండర్‌వాల్ ఫిలింస్, ప్రొడక్షన్ మైల్స్ టు గో సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. విజయ్ సేతుపతి ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను షేర్ చేయడంతో, ఆయన ఈ ప్రాజెక్టులో భాగమయ్యారని అభిమానులు అంచనా వేస్తున్నారు. గతంలో వెట్రిమారన్ దర్శకత్వంలో వచ్చిన 'విడుదలై', 'అరసన్' వంటి చిత్రాల్లో విజయ్ సేతుపతి నటించారు. ఈ నేపథ్యంలో తాజా ప్రచారానికి మరింత బలం చేకూరింది.ధనుష్, వెట్రిమారన్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రాలు విమర్శకుల ప్రశంసలతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా ఘనవిజయం సాధించాయి. ఇప్పుడు ఈ శక్తివంతమైన కలయికకు విజయ్ సేతుపతి కూడా తోడైతే, సినిమాపై అంచనాలు ఆకాశాన్ని అంటుతాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, విజయ్ సేతుపతి నటిస్తున్నట్లు చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. తదుపరి నటీనటుల వివరాలు, సినిమా విడుదల తేదీపై త్వరలోనే స్పష్టత రావాల్సి ఉంది.



## ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంపై పుకార్లు

### అలాంటిదేమీ లేదంటూ టీమ్ వెల్లడి



జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా జూలై 18న తారక్ కీలక ప్రకటన చేయనున్నారని, అభిమాన సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించ నున్నారనే వార్తలు వైరల్ అయ్యాయి. ఈ ప్రచారం సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారడంతో తాజాగా ఎన్టీఆర్ టీమ్ అధికారికంగా స్పందించి పూర్తి స్పష్టత ఇచ్చింది. ఇటీవల తమిళనాడులో నటుడు విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించి విజయాన్ని అందుకున్న నేపథ్యంలో, అదే తరహాలో జూనియర్ ఎన్టీఆర్ కూడా రాజకీయాల్లోకి రాబోతున్నారనే ఊహాగానాలు మరింత బలపడ్డాయి. గతంలో 2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించడం, అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశం కావడం వంటి పరిణామాలను ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో అనేక కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఈ వార్తలన్నింటికీ ఎన్టీఆర్ టీమ్ ఆదివారం విడుదల చేసిన అధికారిక ప్రకటనతో చెక్ పడింది. టీమ్ విడుదల చేసిన ప్రకటనలో, జూలై 18న రాజకీయ ప్రకటన ఉంటుందంటూ ప్రచారంలో ఉన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఆ రోజు నిర్వహించబోయే కార్యక్రమం 'ఊరు వాడ' పేరుతో ఇప్పటికే ముందుగానే ప్రణాళికాబద్ధంగా రూపొందించిన ఒక సామాజిక కార్యక్రమమని వెల్లడించింది. ఈ కార్యక్రమం ద్వారా 'ఊరు వాడ' కార్యక్రమం లక్ష్యం, ఉద్దేశ్యం, విజన్‌ను ప్రజలకు పరిచయం చేయనున్నట్లు పేర్కొంది. దీనికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా తెలిపింది. 'ఊరు వాడ' కార్యక్రమానికి సంబంధించిన వేదిక, సమయం, పూర్తి కార్యాచరణ వివరాలను త్వరలోనే జూనియర్ ఎన్టీఆర్ అధికారిక సోషల్ మీడియా వేదికల ద్వారా వెల్లడిస్తామని టీమ్ పేర్కొంది. అలాగే మీడియా సంస్థలు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, సోషల్ మీడియా ఖాతాలు ధృవీకరించని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేసింది. ఎలాంటి వార్తనైనా అధికారిక సమాచారం ఆధారంగా మాత్రమే ప్రచురించాలని కోరుతూ, తప్పుడు ప్రచారం వల్ల అభిమానుల్లో అనవసర గందరగోళం ఏర్పడుతుందని తెలిపింది.

## మహేశ్‌బాబు కుటుంబంలో పెళ్లి సందడి

### కొరియన్ అమ్మాయితో సిద్దార్థ్ గల్లా నిశ్చితార్థం



సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు సిద్దార్థ్ గల్లా త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. కొరియాకు చెందిన యువతి హాయిన్ (జిన్నీ)తో ప్రేమలో ఉన్న సిద్దార్థ్, కుటుంబ సభ్యుల సమక్షంలో ఆదివారం ఘనంగా నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ శుభకార్యానికి మహేష్ బాబు కుటుంబ సభ్యులు, సన్నిహిత బంధువులు హాజరై సందడి చేశారు. మహేష్ బాబు సతీమణి నమ్రత శిరోద్కర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఎంగేజ్‌మెంట్ వేడుకకు సంబంధించిన ప్రత్యేక ఫొటోలను షేర్ చేస్తూ కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఈ ఫొటోలు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఫొటోల్లో నమ్రతతో పాటు మహేష్ బాబు సోదరీమణులు, కుటుంబ సభ్యులు కనిపించారు. ముఖ్యంగా మహేష్ అన్న దివంగత రమేష్ బాబు కుమార్తె భారతి కూడా ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చాలా అరుదుగా పబ్లిక్‌లో కనిపించే భారతి ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో అభిమానులు ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ చేస్తున్నారు. సిద్దార్థ్ గల్లా ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజకీయ నాయకుడు గల్లా జయదేవ్ మరియు పద్మావతి దంపతుల చిన్న కుమారుడు. ఆయన అన్న అశోక్ గల్లా ఇప్పటికే హీరోగా టాలీవుడ్‌లో అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతం అశోక్ గల్లా నటిస్తున్న 'వీసా' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఇక సిద్దార్థ్ గల్లా మాత్రం సినీ రంగానికి దూరంగా ఉండి కుటుంబ వ్యాపార వ్యవహారాలను నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా కొరియన్ యువతి హాయిన్‌తో ప్రేమలో ఉన్న ఆయన, ఇప్పుడు కుటుంబ సభ్యుల అంగీకారంతో కొత్త జీవితానికి శ్రీకారం చుట్టబోతున్నారు.

## వరుణ్ 'కొరియన్ కనకరాజు' టీజర్..

### రాయలసీమ టు కొరియా హారర్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ కొరియన్ కనకరాజు టీజర్ విడుదలైన తర్వాత సినిమాపై హైప్ మరింత పెరిగింది. దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న ఆ హారర్ కామెడీ మూవీలో ఎంటర్టైన్మెంట్, థ్రిల్, యాక్షన్ ను కొత్త తరహాలో చూపించే ప్రయత్నం చేసినట్లు టీజర్ ఫుల్ క్లారిటీ ఇచ్చింది. ముఖ్యంగా రాయలసీమ నుంచి కొరియా వరకు సాగే స్టోరీ లైన్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. టీజర్ ప్రారంభం నుంచే కొత్తదనాన్ని చూపించే ప్రయత్నం కనిపిస్తుంది. ఒకవైపు సాధారణ రాయలసీమ యువకుడిలా కనిపించే కనకరాజు.. మరోవైపు స్టైలిష్ కొరియన్ మాఫియా బాస్ గా వరుణ్ తేజ్ కనిపించడం కథపై క్యూరియాసిటీని పెంచుతోంది. ఆ రెండు భిన్నమైన షేడ్స్ ను ఎలా కలిపారన్న అంశాన్ని మాత్రం మేకర్స్ పూర్తిగా బయటపెట్టకుండా సస్పెన్స్ కంటిన్యూ చేశారు. వరుణ్ తేజ్ లుక్ టీజర్ లో మెయిన్ అట్రాక్షన్ గా నిలిచింది. రాయలసీమ యువకుడి పాత్రలో చాలా న్యాచురల్ గా కనిపించడంతో పాటు, కొరియన్ అవతార్ లో స్టైలిష్ గా, ఇంటెన్స్ గా కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. రెండు విభిన్న పాత్రల్లో కూడా ఆయన చూపించిన బాడీ లాంగ్వేజ్, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాపై అంచనాలను పెంచేలా ఉన్నాయి. టీజర్ లో మరో స్పెషాలిటీ కామెడీ. ముఖ్యంగా వరుణ్ తేజ్, సత్య మధ్య వచ్చే సన్నివేశాలు ఫుల్ గా ఎంటర్టైన్మెంట్ ను పంచేలా కనిపిస్తున్నాయి. హారర్ కామెడీకి అవసరమైన ఫన్నీ ఎలిమెంట్స్ ను దర్శకుడు ఈక్వల్ గా మిక్స్ చేసినట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. భయం, నవ్వు రెండింటినీ ఒకేసారి అందించే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది. టెక్నికల్ గా కూడా టీజర్ మంచి రెస్పాన్స్ సంపాదిస్తోంది. కొరియా లొకేషన్లను చూపించిన తీరు, ప్రతి ఫ్రేమ్ ను గ్రాండ్ గా చూపించిన సినిమాటోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

విజువల్స్ కు తగ్గట్టుగా సంగీత దర్శకుడు ఎస్. తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ టీజర్ కు మరింత బలం చేకూర్చింది. కొన్ని సన్నివేశాల్లో బీజీఎం థ్రిల్ ను పెంచగా, మరికొన్ని చోట్ల ఎంటర్టైన్మెంట్ కు తగ్గట్టుగా సాగింది. హీరోయిన్ గా రితికా నాయక్ నటిస్తున్న ఆ చిత్రాన్ని ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్, యూవీ క్రియేషన్స్, టీ-సిరీస్ సౌత్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రొడక్షన్ వాల్యూస్ టీజర్ లో క్లియర్ గా కనిపిస్తున్నాయి. విజువల్ క్వాలిటీ, మేకింగ్ స్టాండర్డ్ సినిమాపై మరింత నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. ఇప్పుడు కొరియన్ కనకరాజు మూవీ టీజర్ కేవలం కథను పరిచయం చేయడానికే పరిమితం కాకుండా, సినిమాలో ఉండబోయే ఎంటర్టైన్మెంట్ కు చిన్న ఉదాహరణగా చూపించినట్లు అనిపిస్తోంది. ఇండో- కొరియన్ బ్యాక్ డ్రాప్, వరుణ్ తేజ్ డ్యూయల్ షేడ్స్, హారర్ కామెడీ టచ్, స్టైలిష్ విజువల్స్ కలిసి ఆ చిత్రాన్ని ఆసక్తికరంగా మార్చాయి. టీజర్ కు వస్తున్న పాజిటివ్ రెస్పాన్స్ తో ఆగస్టు 7న విడుదల కానున్న ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ ను అందుకుంటుందన్న ఆసక్తి ఇప్పుడు సినీ ప్రియుల్లో నెలకొంది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com